ANDHRA JYOTI, Vijayawada, Regd. No. 373 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	రు. న. పై.	రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజర్ అండ్ పబ్లిషర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 266 | విజయవాడ, మార్చి 30, 1965 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

అఖిల భారత సర్వీసులలో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వాటా

ప్రాంతీయ ప్రాతిపదిక, లేదా భాషాప్రయుక్త పద్ధతిపై వుండాలని ముఖ్యమంత్రి సూచన

1965-66 బడ్జెట్‌కు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నేడు 1965-66 సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్టును ఆమోదించింది. రెవిన్యూ ఆదాయం 154.53 కోట్ల రూపాయలు కాగా వ్యయం 161.23 కోట్ల రూపాయలు. లోటు 6.7 కోట్లు.

చివరి పద్దులపై చర్చకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబుచెబుతూ, అఖిల భారత సర్వీసులలో ప్రాంతీయ ప్రాతిపదికపై కోటా నిర్ణయించడానికి రాజ్యాంగబద్ధమైన చిక్కులు కేంద్రప్రభుత్వానికి వున్న పక్షంలో, దానికి ప్రత్యామ్నాయంగా భాషా ప్రాతిపదికను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించగలదని అన్నారు.

అఖిలభారత సర్వీసులలో సక్రమ వాటా రాష్ట్రానికి రావాలని ఆయన గట్టిగా వాదించారు.

ప్రాంతీయ దురభిమానంతో చేస్తున్న ప్రతిపాదనలుగా వీటిని పరిగణించ రాదని ఆయన వివరించారు. కోటా పద్ధతిని అమలు జరిపిన పక్షంలో పరిపాలనా యంత్రాంగం, సామర్థ్యం క్షీణించదని వ్యక్తపరచారు. అంతే కాదు, జాతీయ సమైక్యత పటిష్ఠపరచబడుతుందని అన్నారు.

ప్రతిపక్షనాయకుని అభిప్రాయాలతో ముఖ్యమంత్రి ఏకీభవించారు. అయితే ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుని మాటలను యథాతథంగా ఉపహరించలేదు.

కోటా పద్ధతి సానుకూల్యాన్ని చెబుతీస్తుందని అనడం అంటే ఆంధ్రుల సామర్థ్యాన్ని నిందించడమే అని ప్రతిపక్ష నాయకుడన్నారు.

ప్రధాని ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంలో రాష్ట్రానికి న్యాయం కలుగజేయాలని తాను వాదించడం, మన అతిథిని చిక్కు పరిస్థితిలో పెట్టడం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో సర్వత్రా వినవస్తున్న దానినే తాను శాసన సభ్యుల సమక్షంలో ప్రధాని ముందు ప్రతిబింబింప చేశానని అన్నారు. దానిపై ఎవరూ అభ్యంతరం చెప్పరాదని, న్యాయం చేకూర్చడానికి అందరం బద్ధులై వుండాలని, అన్నారు.

కేంద్రంతో రాష్ట్రం ఈ అంశంపై వివాదంతో వున్నదని భావించరాదని అన్నారు. రాష్ట్రానికి కేంద్రానికి మధ్య తగాదా లేదని, రాష్ట్రం జాతీయ దృక్పథంతో వున్నదని, ఈ విషయం ఇటీవల బాషా సమస్య ఇతర సమస్యలలో వెల్లడయినదని ముఖ్య మంత్రి అన్నారు.

ప్రజలలో విశ్వాసం కలుగచేసేవిధంగా పోలీసులు పని చేయడానికి ఉపయుక్తమైన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

మనవాదం సహేతుకమయిన దయినప్పుడు మన ప్రయత్నాలు సరళంగా సాగడం మంచిది అయిన చెప్పారు.

ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను విడుదల చేయడని ఆయన మరొకసారి చెప్పారు. రిజిస్ట్రేషన్లను బాగా చూస్తారని ఆయన హామీఇచ్చారు.

పోలీసుకానిస్టేబిల్స్ అంటెన్సును పంచే ప్రతిపాదన ప్రభుత్వానికి కలదని హోంశాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ చెప్పారు.

పోలీసుల జీతాలు వారికేడర్ల విషయం పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలనే ఒకసభ్యుని సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం విజయనగరంలో నెలకొల్పిన పోలీసుకేంద్రం శ్రీకాకుళంకు తరలిస్తారని శ్రీ మీర్. అహమద్మ అలీఖాన్ అన్నారు.

మంత్రి సమాధానం తరువాత సభవారు పద్దులను ఆమోదించారు.

సీపీఐ ఇతరపద్దులను చర్చకు పెట్టకుండా మొత్తం బడ్జెట్‌ను వోటుకుపెట్టారు సభవారు బడ్జెట్ ఆమోదించారు.



ఇండియాలో బెల్జియం రాయబారిగా నియమితులైన శ్రీ జాన్‌లెరాయ్ మొన్న న్యూఢిల్లీలో తాత్కాలిక రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్‌కు తన అధికార పత్రాలను సమర్పిస్తున్న దృశ్యం

కేరళ పరిస్థితిపై రాజ్యసభ చర్చకు భూపేష్‌గుప్తా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 29— కేరళలో ప్రెసిడెంట్ పాలన పొడిగింపు ఉత్తరవును చర్చించడానికి సభ వాయిదాపడకముందే అవకాశం కల్పించాలని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా (కమ్యూనిస్టు) కోరారు.

శ్రీ గుప్తా అందజేసిన తీర్మానం పరిశీలనలో కలదని డిప్యూటీ చెయిర్మన్ శ్రీమతి వయొలెట్ అల్వా చెప్పారు.

కూచ్ బీహార్ సరిహద్దులో కొత్త కాల్పుల సంఘటనలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కూడా శ్రీ గుప్తా అభ్యర్థించారు.

స్పీకర్‌కు ప్రతిపక్ష ప్రముఖుల ప్రశంసలు

అవిశ్వాసం ప్రకటిస్తే రాజీనామా చేస్తానని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించిన సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29—

సభ్యులలో ఒక్కరైనా సరే తన పట్ల విశ్వాస రాహిత్యాన్ని ప్రకటిస్తే తాను రాజీనామా చేస్తానని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అసెంబ్లీలో నేడు అనగానే, స్పీకర్‌పట్ల గౌరవాభిమానాలను ప్రభుత్వపక్ష, ప్రతిపక్ష ప్రముఖులు నేడు వ్యక్తపరచారు.

అసెంబ్లీ కార్యకలాపాలు సక్రమంగా జరగడంలో స్పీకర్ వహించిన, వహిస్తున్న పాత్రను గురించి ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ మాట్లాడుతున్నప్పుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జోక్యం కల్పించుకుని తనను అలా ప్రశంసించ వద్దని కోరారు.

వంజీపరెడ్డి నగర్‌లో గృహాల కేటాయింపుపై మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చేసిన ప్రకటన సభా హక్కులకు భంగం కలిగించినట్లు అవుతుందని తాను రూలింగ్ ఇచ్చినప్పుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య "సత్యంవద యిపోతోంది" అని వ్యాఖ్యానించారని, అదేకనుక నిజమయితే తనకీ సభలో స్థానంలేదని, గౌరవనీయంగా తాను ప్రవర్తించకపోతే స్పీకర్ పదవినుంచి తప్పుకుంటానని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వెంటనే శ్రీ గోపాలకృష్ణయ్య లేచి నిలబడి, తన వ్యాఖ్యకు స్పీకర్ రూలింగ్‌కు సంబంధంలేదని చెప్పారు తాను కనుక స్పీకర్‌ను నొప్పించివుంటే క్షమాపణ చెప్పుకుంటానని శ్రీ వావిలాల అన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పీకర్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ముఖ్యమంత్రి స్పీకర్‌కు తో హార్దు అర్పిస్తూ, "మీ పదవి ఒక్కొక్కప్పుడు దురదృష్టకరంగా వుండవచ్చుకాని, అది చాలా గౌరవనీయమైన పదవికూడ" అని అన్నారు.

స్పీకర్ పదవి ఎప్పుడు గౌరవనీయమైనదే నని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మీరు పక్షపాతం వహిస్తున్నారని మేము అనము. రూలింగ్ యుక్తత్వాన్ని గురించి మాకు జేరాభిప్రాయం వున్నది. నిష్పక్షపాతానికి, రమణత్వానికి రూపం వున్నది.

అస్సాం సరిహద్దుల పాకిస్తాన్ సేనలచే కాల్పుల విరమణ

షిల్లాంగ్, మార్చి 29 — అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతిథిల్లా దుమలాంగ్ ప్రాంతంలో నేడు ఉభయం గంటల నుంచి యుద్ధవిరమణ అమలవుతున్నట్టు ఇక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

నేటి ఉదయం ఇంకా ఇరవై నిముషాలు ఎనిమిది గంటలు అవుతుందనగా తూర్పు పాకిస్తాన్ పైలట్లం భారతీయ గగనతలాన్ని కేంద్రాలపై తమ బాంబులు జారిపోయారు. ఆటుకరాలు యుద్ధ విరమణ అమలులోకి వచ్చిందని చెప్పినప్పటికీ.

తూర్పుపాకిస్తాన్ అధికారులు ఉభయం 8 గంటలకు యుద్ధ విరమణను ప్రకటిస్తూ ఇప్పటి అదికా లకు వర్తమానం పంపారు.

ఈరోజుల్లో పాకిస్తాన్ సరిహద్దులో మార్చి 16 నుంచి వాటిని పాకిస్తాన్ ప్రతిపాదించే నేటికీ దాదాపు 40 గంటల పాటు కొనసాగించింది.

ఇండియా, తూర్పుపాకిస్తాన్ సైనికాధికారులు త్వరలోనే సమావేశమై వివరాలను వర్గీకరిస్తారు.

పాకిస్తాన్, ఇండియాల మధ్య చర్చలు జరుగుతున్నవట

న్యూఢిల్లీ, మార్చి 29— తూర్పు సరిహద్దు పరిస్థితిపై తాను రేపు ప్రకటన చేయగలనని నేడు లోకసభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

ఇండియా తటస్థత్రం ప్రాంతాలకు పాకిస్తాన్ అమోదాన్ని తెలిపినప్పటికీ తూర్పు సరిహద్దులో పాకిస్తాన్ సైనికదళం ఇప్పటికీ కాల్పులు కొనసాగిస్తూనే వున్నది.

ఉభయ ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నవని ఆయన చెప్పారు.

శ్రీ యూనిల్‌సింగ్ (ఇండిపెండెంట్) వాయిదా తీర్మానానికి సమాధానంగా స్వర్ణసింగ్ ఈ ప్రకటన చేశారు.

కూచ్‌బిహార్ ప్రాంతంలో పాకిస్తాన్ కాల్పులు

13వ రోజున కూడా కొనసాగుతున్న వార్త

కలకత్తా, మార్చి 29 — కూచ్ బిహార్ జిల్లా మెక్లిగంజ్ కేంద్రంలో తూర్పు పాకిస్తాన్ సైనికులు నేడుకూడా కాల్పులు కొనసాగిస్తున్నారని ఇక్కడి పోలీసు కేంద్రం ద్వారా తెలుస్తున్నది. నేడు 13 వ రోజు. మెక్లిగంజ్ కేంద్రంలోని తాలిఘా బజార్, జిరాబారి, ధైరియాపై కూడా ఈ రోజు ఉదయంవరకు కాల్పులుకొనసాగుతున్నాయని కూడా తెలుస్తున్నది.

మార్చి 27 వ తేదీన అల్లరిమూకపై పోలీసులు లాఠీఛార్జి చేయగా 150 మంది గాయపడినారని ఛాకా వార్త.

ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయం

కేంద్రంతో ముఖ్యమంత్రి దృఢవైఖరితో వ్యవహరిస్తున్నందుకు శ్రీ తెన్నేటి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29—

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం చిన్నచూపుతో వున్న విషయాన్ని ప్రధానమంత్రికి విక్కడ్డిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినందుకు శ్రీ తెన్నేటి విశ్వనాథం తన అభినందనలు తెలియజేశారు.

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో శ్రీ బ్రహ్మానందరెడ్డి ధైర్యంతో గట్టిగా మాట్లాడారని, ఆంధ్రాభిమానం, దేశాభిమానంతో ఆంధ్రుల హృదయాలలో వున్న సంగతులను గట్టిగా చెప్పినందుకు, తీరకంగా చెప్పగలిగిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి లభించినందుకు తాను అభినందిస్తున్నా నన్నారు. ఇంతేగాక మన ముఖ్యమంత్రిగారు చెప్పింది వింటారని, చెప్పిన వాటిని తూలనాడే వ్యక్తి కాదని ప్రజలు చెప్పుకుంటున్నారని కూడా శ్రీ విశ్వనాథం నేడు అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూచెప్పారు.

సాధారణ పరిపాలనా శాఖ పద్దులపై చర్చను ప్రారంభించిన సందర్భంలో శ్రీ విశ్వనాథం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా వివరించారు:

"మంత్రిపదవిలో వున్నవారు తల్లివలె వ్యవహరించాలి. తల్లి తన పిల్లలకు ముందు భోజనం పెట్టి తర్వాత తాను తింటుంది అ విధంగానే మంత్రుల దృక్పథంలో ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఉండాలి.

"మంత్రులు ప్రవర్తన నియమావళిని అచ్చితంగా అనుసరించాలి మంత్రులు ఒక్కొక్కరు పొరపాటుచేస్తే, అది లక్ష తప్పులు జరగడానికి దారితీస్తుంది. ప్రజలలో గల విశ్వాసంపై ప్రభుత్వబలం ఆధారపడివుంటుంది. అధికారంలో వున్నవారు సక్రమమార్గంలో ప్రవర్తించని పక్షంలో పరిపాలనలో అసమర్థత, అవినీతి ప్రబలడానికి దారితీస్తుంది.

"ఒకమంత్రి, మహాకారవంతమైనదానికొంత అస్తిత్వభావించి అనంతస్థలనుతనబంధువర్గంతో నింపివేయడం జరుగుతున్నది ఇది చాలా విచారకరం.

"ఋణాలు తీసుకున్న "పెద్దమనుష్యుల"తో ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలి. అప్పులు పుచ్చుకునేవారు పెద్దవారైతే, మనం పలచపడిపోవడం మంచిదికాదు.

"మంత్రులు ఇందు పులకు ఋణాలు మాఫీజరుగు చేశారు. సంజీవరెడ్డి నగర్‌లో, అన్నిరకాల నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ ఇళ్ళను కేటాయించారు.

ఎవరైనా హైకోర్టుకు వెడితే, కేటాయించబడిన వారు ఇళ్ళను వదులుకొనడం వలన నష్టంగా వుంటుంది, అందుచేత ఇళ్ళను కేటాయించిన ఉత్తర్వును ప్రభుత్వం రద్దు చేయడం సముచితం.

"శాసనసభల సెక్రటేరియట్‌కు స్వతంత్ర ప్రతిపత్తి లేనందువల్ల ప్రతిన్న విషయానికి ప్రభుత్వంలోని సాధారణ పరిపాలనా శాఖపై ఆధారపడవలసివస్తున్నది. అందుచేత శాసనసభలకు ప్రత్యేకంగా సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేయడానికి తక్షణ చర్యలు తీసుకొనాలి.

"ఇప్పటి పరిస్థితి స్పీకర్‌కు న్యూనత కలిగించడమే కాకుండా, సభా కార్యక్రమాలకు చాలా అసౌకర్యంగా వున్నది. సభ్యులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలి.

సభ్యులకు, మంత్రులకు మధ్య వుండే సంబంధాలను సమన్వితం చేయాలి.

పేజీయువాడ ప్రభుత్వ కళాశాలలో ప్రాథమిక సదుపాయాల కల్పన

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29—

విజయవాడలోని ప్రభుత్వ కళాశాలలో ప్రాథమిక సదుపాయాలు ముఖ్యంగా బాలికలకు కలుగచేయడానికి వచ్చే విద్యా సంవత్సరంలో రెండు లక్షల రూపాయలు వ్యయ పరచడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంకు ముఖ్యమంత్రి జవాబుచెబుతూ ఆ కళాశాలలో బాలికలకు యూరినల్స్ వంటి ప్రాథమిక సదుపాయాలులేవని అంగీకరించారు.

1958లో కళాశాలను ప్రభుత్వం స్వీకరించినప్పటికి వి. వి. ఆర్. బిల్డింగ్ మంచి అయిదు లక్షల రూపాయల విలువగల స్థిరాస్తి బదిలీ పూర్తికాలేదని ముఖ్యమంత్రి అన్నారు. అందుచేత అవసరమైన భవనాలు మున్నగునవి నిర్మించడంలో ఇబ్బంది వచ్చినదని. ప్రభుత్వానికి ఇతరపక్షపాతం లేదని అన్నారు. అయినప్పటికి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దీనిని పరిశీలిస్తున్నారని. ఒకటి రెండు లక్షల రూపాయలను ఈ సంవత్సరం వ్యయపరచగలరని హామినిచ్చారు.

ఇంతకుపూర్వం తీర్మానంపై డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ, విజయవాడ "మేథావుల పహరా" అని ఒకప్పుడు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి అభివర్ణించారని ఇప్పుడు ఎందుకు అయన అలా అన్నది అర్థమవుతోందని ప్రభుత్వ కళాశాలలో దాదాపు 143 మంది బాలికలు వున్నారని వారికి యూరినల్స్ సమకూరలేదని అన్నారు. ప్రభుత్వం అవసరమైన చర్యలు గైకొనాలని కోరారు.

అతివాద కమ్యూనిస్టు డిటెన్యూల కుటుంబాలకు సహాయం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి ముఖ్యమంత్రి జవాబుచెబుతూ ఇంతవరకు ఇండియా రక్షణచట్టంకింద డిటెన్షన్‌లోవున్న పదిమంది అతివాద కమ్యూనిస్టులకు కటుంబాలు మృతిని మంజూరు చేసినట్టు తెలిపారు.

హైదరాబాద్ సెంట్రల్ జైలులో 51 మంది డిటెన్యూలు వున్నారని, వారిలో యెల్లమంద అనేవారు అతివాద కమ్యూనిస్టు పార్టీతో తనకు యెట్టి సంబంధంలేదు అనేక వ్యాయాలు ప్రభుత్వానికి వ్రాశారని అన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంచుతోందని అన్నారు. సంగుచెబితే ఈనెల 22 వ తేదీన నిరాహారదీక్ష వహించాడని, నిరాహారదీక్షలో మరికొందరుకూడా చేరారని

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ వావిలాల పాయింట్ ఆఫ్ ఆర్డర్

ముఖ్యమంత్రి అంగీకారం

హైదరాబాద్, మార్చి 29 — ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కొన్ని విముషాలపాటు శాసనసభలో లేరు. ఆ సమయంలో అయన లేకుండా టూర్స్ కార్పొరేషన్ వార్షికనివేదికసభవారిని అందజేయవలసి ఉంది. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి ఆయనకు బదులు ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమయినారు.

ఆయనలేచిన వెంటనే ముఖ్యమంత్రి వచ్చారు. శ్రీ బలరామరెడ్డి తన పనిని కొనసాగిస్తున్నారు.

ముఖ్యమంత్రి సభలో ఉండగా మరొక మంత్రి ఆయనకు ప్రాతినిధ్యం వహించవచ్చునా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

శ్రీ వావిలాలతో ముఖ్యమంత్రి ఏకీభవిస్తూ ప్రాగా టూర్స్ నివేదికను మళ్ళీ సభ ముందు ఉంచారు.

శ్రీ కృష్ణారావుతో ఏక సభ్య వేతన నిర్ణయ సంఘం

ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29—న్యాయమూర్తి శ్రీ ఎన్. డి. కృష్ణారావును పే కమిషన్‌గా నియమించినట్టు నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

జీతాల స్కేల్స్ గురించి, ఉద్యోగ నిబంధనల గురించి కమిషన్ పరిశీలన జరుపుతుంది. ఎన్. జి. ఓ. లకు సంపూర్ణ న్యాయం చేకూర్చగలమని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

పే కమిషన్ నివేదికలను పరిశీలించి, న్యాయమైన సిఫారసులు చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

రెండు మూడు రోజులలోనే పేకమిషన్ పరిశీలనాంశాలను ప్రకటించగలవని ముఖ్యమంత్రి చెప్పారు.

న్యాయమూర్తిగా శ్రీ ఎన్. డి. కృష్ణారావు ప్రతిభావిశేషాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

వాగభూమిలో మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ స్థాపనకు ప్రభుత్వం సంకల్పం

నాగభూమిలో శక్తిమంతమైన ఒక మీడియంవేవ్ ట్రాన్స్‌మిటర్ నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించినదని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోకసభలో శ్రీ రామచంద్ర ఉలాకాకు తెలియజేశారు.

అబ్దుల్లాకు పాస్‌పోర్టు జారీపై లోకసభలో అన్నిపక్షాలవారి విమర్శ

షేక్ అబ్దుల్లా తాను "కాశ్మీర్ ముస్లిమ్" అని పేర్కొన్నప్పటికి విదేశ పర్యటనకు పాస్‌పోర్టు ఇవ్వడంపై నేడు లోకసభలో స్పీకర్‌తో సహా అన్ని పక్షాల విమర్శకు ప్రభుత్వం గురి అయినది.

"కాశ్మీర్ ముస్లిమ్" అనే జాతీయత లేదని, కేంద్రంగా కలిగిన అధికారమైన పాస్‌పోర్టును జారీచేసివున్నప్పటికీ ఆ విషయం దర్యాప్తు జరిపి చర్య తీసుకోతగినదని పాస్‌పోర్టు సమీక్ష చేయడం ఉన్నత స్థాయిలో జరిగినపక్షంలో తాను చెప్పగలిగే దేమీ లేదని స్పీకర్ శ్రీ హనుమంతయ్య పేర్కొన్న విషయ సభలో గందరగోళం తగ్గిపోయినది.

తాను పాకిస్తాన్‌లో వుండగా కొన్ని నెలల క్రితం పాస్‌పోర్టు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు చేసినదల్లా దానిని పొడిగించడం మాత్రమేనని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ కొట్టిపారేసినతోవున్న సభలో చెప్పారు.

శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి ప్రశ్నిస్తూ ఏ పరిస్థితిలో అబ్దుల్లాకు పాస్‌పోర్టు జారీచేశారని "కాశ్మీర్ ముస్లిమ్" అని పేర్కొనగా ఎందుకు పాస్‌పోర్టు యివ్వవలసివచ్చినదని అన్నారు. ఈ ప్రశ్నకు జవాబుగా శ్రీ స్వర్ణసింగ్ పైవిధంగా చెప్పారు

షేక్ అబ్దుల్లా తాను "జమ్మూ కాశ్మీర్" నివాసినని పేర్కొన్నారని, జమ్మూ కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని, అంతేగాక దాని వెనుక పీఠో వున్నదని అనుమానించి అంధోళన పడడం సరికాదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు. కాంగ్రెసు సభ్యులతో సహా అన్ని పక్షాల వైపునుంచి వచ్చిన ఆక్షేపణలకు సమాధానం చెప్తూ, భారత జాతీయుడుగా అయన (షేక్ అబ్దుల్లా) పాస్‌పోర్టును ఆమోదించారని, అందుచేత మేము ఆ విధంగా చేయడంద్వారా ఈ విషయంలో రాజీపడ్డామనే అభిప్రాయం లేదని అన్నారు.

షేక్ అబ్దుల్లాకు పెకింగ్ ఆహ్వానం

కరాచీలో భుట్టో వెల్లడి

కరాచీ, మార్చి 29 — చైనాను సందర్శించవలసిందిగా షేక్ అబ్దుల్లాను పెకింగ్ ఆహ్వానించింది.

ఈ విషయాన్ని మంత్రి ఇక్కడ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫీ ఎ. భుట్టో ప్రకటించారు.

చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ గౌరవార్థం కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన విందులో శ్రీ భుట్టో మాట్లాడుతూ, చైనా ప్రభుత్వ నిర్ణయం తనకు అప్పటికి కొన్ని నిముషాల క్రితమే తెలియజేయబడిందన్నారు.

విదేశ పర్యటన సందర్భంలో శ్రీ అబ్దుల్లా చేస్తున్న ప్రసంగాలకు, ఆయన కార్యకలాపాలకు పాకిస్తాన్ అనన్య ప్రచారమిస్తున్నది.

చైనా నిర్ణయాన్ని గురించి ఎప్పుడు ప్రకటించడం బుద్ధిపూర్వకమని. స్వయోజకత్వంతో జరిగినదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

సంజీవరెడ్డి నగర్ గృహాల కేటాయింపు సమస్య

కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో చర్చించిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— ప్రతిపక్ష సభ్యులు విమర్శించిన సంజీవరెడ్డి నగర్‌లోని అక్రమగృహాలను కొంతమంది ప్రముఖ వ్యక్తులకు కేటాయించిన విషయం విన్న కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో కూడా చర్చకు వచ్చిందని తెలుస్తున్నది.

ప్రతిపక్షనేతలు చేసిన నేరారోపణల దృష్ట్యా, ప్రజలలో కలిగిన వ్యతిరేకత వల్ల పార్టీ ప్రయోజనాలకు ఇళ్ళు కేటాయించిన వారు వదులుకోవడం భావ్యమని కొంతమంది సభ్యులు ముఖ్యమంత్రికి సూచించారు.

ఈ స్థితిలో ఈ విధంగా యిళ్ళను తిరిగి స్వాధీనం చేయడం ప్రతిపక్షాల వాదాన్ని బలపరిచి వారి చేతులకు ఆయుధాలు అందించినట్టు కాగలదని సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ముఖ్యమంత్రి చెప్పారని తెలుస్తున్నది.

తనకు సంబంధించినంతవరకు కొంతకాలమయిన తరువాత స్వాధీనం చేస్తానని, ఇతరులు కూడా అ విధంగానే చేయగలరని అయన అందరికి తెలియవచ్చింది.

1965 మార్చి 30 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఫాల్గుణ బహుళ త్రయోదశి
త్రయోదశి : తె॥ 5.52
శతభిషం : రా॥ 12.36
నేవర్జ్యం: ఉ॥ 7.22 వరకు

1965 మార్చి 31 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
ఫాల్గుణ బహుళ చతుర్దశి
చతుర్దశి : పూర్తి
పూర్వాభాద్ర : రా॥ 1.42
వర్జ్యం: ఉ॥ 7.20 నుంచి 9.01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మరొక మార్పు

మనదేశంలో, ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి విద్యావిధానం ఎన్నెన్ని అవతారాలెత్తిందో చెప్పలేము విరుటిపద్ధతి ఈయెడాది వుండదు, ఈయేటిపద్ధతి వచ్చే సంవత్సరం వుండదు. విద్య రాష్ట్రాల బాధ్యత కావడంవల్ల ఏరాష్ట్రాని కారాష్ట్రం తనఇష్టం వచ్చినవిధంగా విద్యా విధానాలను మార్చివేస్తున్నది; బోధనా భాషల దగ్గరినుంచి బోధనా విషయాలవరకు, బోధనా పద్ధతుల వరకు రకరకాల మార్పులను ప్రవేశపెడుతున్నది.

ఒక రాష్ట్రంలోనే వేర్వేరు విశ్వవిద్యాలయాలలో వేర్వేరు విధానాలు అమలులో వుండడం, అవికూడా రకరకాలుగా మారిపోవడం మరింత గందరగోళం కలిగిస్తున్నది. ఇదంతాచూడగా విద్యావేత్తలు, రాజకీయవేత్తలు కలిసి విద్యార్థులపై తమ సిద్ధాం[illegible] విధానాలతో ప్రయోగాలు చేస్తున్నారా అనిపించక మానదు. ఇది వారికి చెలగాటం గానే వుండవచ్చుగాని, విద్యార్థులకు మాత్రం ప్రాణసంకటంగానే తయారవుతున్నది విద్యార్థులలో విద్యపట్ల ఉత్సాహం తగ్గిపోవడానికి, ప్రమాణాలు పడిపోవడానికి, క్రమశిక్షణ లోపించడానికి, మొత్తంపై వారిలో అసంతృప్తి ప్రబలడానికి తరుచుగా జరుగుతున్న ఈమార్పులొకకారణమనడంలో సందేహంలేదు. గతసంవత్సరం ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలో కాలేజీ విద్యార్థులు జరిపిన ఆందోళన ఇందుకొక ఉదాహరణ.

అస్తవ్యస్తంగా తయారై, రకరకాలుగా మారుతున్న మన విద్యా విధానాలవల్ల నష్టపోతున్నది విద్యార్థులుమాత్రమే అనుకొనడం పొరపాటు. మొత్తం దేశానికే, దాని పురోగతికే ఇది హానికరంగా తయారవుతున్నది. దీన్ని గుర్తించడం చేతనే కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా విద్యను కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడివిషయంగా చేయడం సముచితమని సూచిస్తున్నారు. దీనివల్ల దేశమంతటికి ఒకే విధానాన్ని అమలు చేయడం, ప్రమాణాలను స్థిరీకరించడం సాధ్యమని ఆయన అభిప్రాయ పడుతున్నారు అయితే ఆయన సూచనకు రాష్ట్రాలే వీ అంగీకరించడం లేదు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే విద్యా సంవత్సరంనుంచి కొత్తవిధానాన్ని అమలుచేయబోతున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న అసెంబ్లీలో ప్రకటించారు. ఇది మరొక కొత్త ప్రయోగం. ఈప్రయోగం వచ్చేసంవత్సరం ప్రారంభమై 1972 నాటికి ముగుస్తుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన ప్రయోగం ఫలప్రదం కాకపోవడం వల్లనే ఈకొత్త విధానాన్ని చేపట్టనున్నట్టు అనుకోవాలి 1972 నాటికి ఇది కూడా నిష్ప్రయోజనమనిపిస్తే అప్పుడు మరొకటి

కొత్తపద్ధతిప్రకారం ఎలిమెంటరీ విద్య పరిమితి ఏడేళ్లు. ఆ తరువాత మూడేళ్ళు సెకండరీవిద్య. అప్పుడొక పబ్లిక్ పరీక్ష జరుగుతుంది. ఆ తరువాత మరి రెండేళ్ళపాటు హైయర్ సెకండరీ విద్య. ఇది ముగిసగానే ఇంకొక పబ్లిక్ పరీక్ష, దానితరువాత రెండేళ్ళ డిగ్రీ కోర్సు

రెండేళ్ళ హైయర్ సెకండరీ విద్యాభ్యాసాన్ని డిగ్రీ కోర్సుకు ప్రాథమిక శిక్షణగా పరిగణించవచ్చు. దీన్ని ఇది వరలో అమలులో వున్న ఇంటర్ మీడియెట్ కోర్సుతో పోల్చవచ్చు. దీనివల్ల ఇప్పుడు అమలులో వున్న ఏడవఫారం, పి యు. సి తరగతులు రద్దవుతాయి ఆ రెండు తరగతులకు మధ్య ప్రస్తుతం వున్న వ్యత్యాసాన్ని తొలగించడానికే కొత్తగా హైయర్ సెకండరీ విద్యను ప్రవేశపెడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఇంతవరకు ఇది మంచిదే.

అయితే, డిగ్రీ కోర్సుకు ముందుండే రెండేళ్ళ విద్యను హైయర్ సెకండరీ స్కూళ్ళలోగాని, కాలేజీలలోగాని విర్వహించవచ్చునంటున్నారు. ఇది అంతమంచి పద్ధతికాదేమో. పాఠ్యాంశాలను, బోధనాభాషను, పరీక్ష విధానాలను అన్నిటిని ఒకేపద్ధతిలో రూపొందించినప్పటికి విద్యార్థిని డిగ్రీకోర్సుకు సంసిద్ధంచేసే బాధ్యత మన హైయర్ సెకండరీ స్కూళ్ళకు అప్పగించడం ఉచితం కాదు. అందుకు తగిన వాతావరణం, బోధన సౌకర్యాలు, సిబ్బంది మొదలైనవాటిని వాటిలోకల్పించడం కష్టసాధ్యం. ఈబాధ్యతను పూర్వంవలెనే కాలేజీలకే అప్పగించడం మంచిది.

కొత్తవిధానంలో సైన్సుకు, గణితానికి అధిక ప్రాధాన్యమివ్వాలనే ఆలోచన హర్షించదగినదే. విద్యార్థులలో సాంకేతిక విద్యపై అభిరుచిని కలిగించడానికి, ఆ శాఖలో ఉన్నత విద్యార్జనకు కావలసిన పునాదిని వేయడానికి ఇది ఎంతైనా ఉపకరిస్తుంది. ఈ కారణం చేతకూడా హైయర్ సెకండరీ విద్యా బాధ్యతను కాలేజీలకే అప్పగించడం సముచితంగా తోస్తుంది.

ఇండియా రక్షణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళన

ఒరిస్సా స్వతంత్ర పార్టీ నిర్ణయం

డెంకనల్, మార్చి 29—ఇండియా వంటి ప్రజాస్వామ్య దేశంలో దేశరక్షణ చట్టాన్ని అమలు జరపడం వల్ల ఒరిస్సా స్వతంత్ర పార్టీ అసంతృప్తిని ప్రకటించింది. దేశరక్షణ చట్టం అమలుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని నిర్ణయించింది.

మొన్న ఇక్కడ ప్రారంభమైన ఒరిస్సా స్వతంత్ర పార్టీ ప్రథమ వార్షిక మహాసభ ఒక తీర్మానం ఆమోదిస్తు, చైనా దురాక్రమణ పేరుతో కాంగ్రెసు పార్టీ ప్రయోజనాల సాధనకు ఇండియా రక్షణ చట్టం విపరీతంగా వినియోగిస్తున్నారని, ప్రజాస్వామ్య ప్రతిపక్షాలను అణచడానికి ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. మత కలహాల సందర్భంలో అనేక మంది కాపాసత్యులను పౌర ప్రముఖులను అరెస్టు చేశారని తెలిపారు.

వియత్నాం సంక్షోభం :

"ప్రస్తుత సమయంలో చర్చలమాట ఎత్తడం తొందరపాటు కాగలదు"

—అమెరికా రాయబారి టేలర్ భావన

వాషింగ్టన్ మార్చి. 29—

వియత్నాం సంక్షోభంపై ప్రస్తుత సమయంలో రాయబారాల గురించి మాట్లాడడం తొందరపాటు కాగలదని నిన్న ఇక్కడ జనరల్ మాక్స్‌వెల్ టైలర్ అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్‌తో, ఇతర ప్రభుత్వ నాయకులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం వియత్నాంలోని అమెరికా రాయబారి జనరల్ టేలర్ ఇక్కడికి వచ్చారు.

జనరల్ టేలర్ సైగాన్‌నుంచి విమానంలో ఇక్కడికి రాగానే వత్రికావిలేకరులతో మాట్లాడుతూ, ఉత్తర వియత్నాంపై విమానదాడుల పరిణామం సాయుధబలాల, దక్షిణ వియత్నాం ప్రజల నైతికస్థాయి పెంపొందిందని చెప్పారు.

వియత్నాం యుద్ధంలో చైనా పాల్గొనే అవకాశం కలదా అని ప్రశ్నించగా, వియత్నాం సరిహద్దులో చైనా సేనల సమీకరణ జరుగుతున్న దనడానికి తగిన ఆధారాలు కనిపించలేదని జనరల్ టేలర్ తెలిపారు.

వియత్నాం పరిస్థితి మెరుగుపడుతున్నదని ఆయన పేర్కొన్నారు.

తాను ఇక్కడ చర్చలు జరిపినప్పుడు వియత్నాంలోని అమెరికా సేనల సంఖ్యను పెంచవలసివస్తుందని, వాటికి అదనపు ఆయుధ సామగ్రిని సమకూర్చవలసివస్తుందని ప్రత్యేకంగా ఎట్టి సిఫారసు చేయబోనని ఆయన తెలిపారు.

మార్షల్ చెన్-యీ హామీ

పారిస్, మార్చి 29—దక్షిణ వియత్నాంలో పోరాడడానికి సేనలను పంపడానికి చైనా సంసిద్ధంగా వున్నదని విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ నిన్న తెలియజేశారు.

ఆయుధాలను సరఫరా చేయడానికికూడా తాము సంసిద్ధమేనని ఆయన ప్రకటించారు.

ఉత్తర వియత్నాం ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ, ఏక్షణంలో అవసరమైతే అక్షణంలో దక్షిణ వియత్నాం ప్రజలతో భుజం భుజం కలిపిపోరాడడానికి చైనా సేనలను పంపగలదని మార్షల్ చెన్-యీ హామీ నిచ్చారు.

ఉత్తర కొరియా విమోచన సమితి విజ్ఞప్తి

పారిస్, మార్చి 29—

అమెరికా దురాక్రమణపై పోరాటం జరుగుతున్న దక్షిణ వియత్నాంకు ప్రత్యక్ష సహాయం చేయాలని ఉత్తర కొరియా ప్రజలకు నిన్న ఉత్తర కొరియా జాతీయ విమోచనసమితి విజ్ఞప్తి చేసింది.

ఉత్తర కొరియా యువకులు, ముఖ్యంగా అమెరికాలో పోరాటంలో అరికేరవడానికి వలంటీర్లుగా చేరడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నారని ఈ సమితి వెల్లడించింది.

దక్షిణ వియత్నాం ప్రజల తమ స్వాతంత్ర్యం కోసమేకాక ఉత్తర వియత్నాం, ఇతర సోషలిస్టు దేశాల ప్రయోజనాల కోసం, ప్రపంచ శాంతికోసం పోరాటం సాగిస్తున్నారని ఈ సమితి ప్రకటించింది.

బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ వాకర్ ఆగ్నేయ ఆసియా పర్యటన

లండన్, మార్చి 29 — బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ పాట్రిక్ గార్డన్ వాకర్ వచ్చే నెలలో ఆగ్నేయఆసియాను సందర్శించి వస్తూను వియత్నాంపై చర్చలకు ప్రాతిపదికను కనుగొనడానికి ప్రయత్నించగలరని నిన్నరాత్రి ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

శ్రీ వాకర్ పర్యటన గురించి నిన్నరాత్రి అధికార ప్రకటన జరిగింది.

శ్రీ వాకర్ తన పరిశీలనాత్మకమైన పర్యటనను ఏప్రిల్ ఆఖరున ప్రారంభిస్తే వచ్చు అయన తెలిపారు. శ్రీ వాకర్ సైగాన్, హనోయ్, పెకింగ్‌లను సందర్శించ వచ్చునట. అయన న్యూఢిల్లీ కొలంబోలనుకూడా సందర్శించవచ్చు.

శ్రీ వాకర్ బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ తరపున ఈపర్యటన జరుగుతున్నది.

మైన్‌డిపో ప్రేలుడులో 14 మంది దుర్మరణం

సైగాన్, మార్చి 29—మధ్య వియత్నాంలోని ప్రత్యేక సాయుధబలాల శిబిరం వద్దగల ఒక మైన్‌డిపోలో సంభవించిన ప్రేలుడులో 14 మంది మరణించారు. ఒక అమెరికన్ సలహాదారుతోసహా 74 మంది గాయపడ్డారు.

ఇది వియత్‌కాంగ్ దళాల తుపాకీల కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

ఈవారంలో చౌ-ఎన్-లై కయిరో సందర్శన

కయిరో, మార్చి 29— చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఈ నెలాఖరు చివరి ప్రాంతంలో కయిరో సందర్శించనున్నట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

హైదరాబాద్‌లో ఎన్. జి. ఓ. ల సభ

పల్లవురు ప్రముఖుల ప్రసంగాలు

హైదరాబాద్, మార్చి 29— "నాల్ అటెన్షన్ డే" పంచర్యంగా గాంధీభవన్ వద్ద మొన్నరాత్రిజరిగిన సభలో ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యల వివిధ వత్తిళ్ల సమర్థించారు.

వక్తలలో చాలా మంది లెజిస్లేచర్ ఉభయ సభలకుచెందిన సభ్యులున్నారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ శ్రీరాములు సభకు అధ్యక్షత వహించారు.

ఇతర రాష్ట్రాలలోని వారు జరపుతున్న దానితో పోల్చినపుడు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభించిన ఈ పోరాటం తీవ్రంకాని స్థాయిలోనిదని శ్రీ శ్రీరాములు చెప్పారు

దాను కమిషన్ నిపారసుపై ఏవిధమైన ఆందోళన లేకుండా మైసూరు, మద్రాసు ప్రభుత్వాలు ఎస్, జి, ఓ ల జీతాలు పెంచినందుకు శ్రీ శ్రీరాములు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంఏవిధమైన చర్య తీసుకోలేదన్నారు.

ప్రభుత్వం త్వరగా పనిచేస్తే "కాల్ అటెన్షన్ డే" అవసరంవుండేదికాదని ఆయన చెప్పారు.ఏక వ్యక్తి వేతన సంఘం సరియైన న్యాయం సమస్యకు చేకూర్చలేదన్నారు.

తమ కర్తవ్యం విజయంతగా నిర్వహిస్తున్న వారికి న్యాయం జరగాలని శ్రీ కె. వి. అయ్యర్ అన్నారు.

జీవనవ్యయ సూచి పెరుగుదలకు అనుగుణంగా జీతాలలో పెంపుదలఉండాలని శ్రీ పి. శ్రీ రామమూర్తి ఎం. ఎల్. సి. చెప్పారు.

దేశం పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమయింది. దేశపునర్నిర్మాణానికి బాధ్యులయిన వారిని సరిగా చూడాలని శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఎం. ఎల్. ఎ. చెప్పారు. విస్తృతవేతన సంఘంపట్ల వ్యతిరేకతను తెలియజేశారు. దాను సంఘం ఏకవ్యక్తి సంఘమే నన్నారు. కాసరవుండలి సభ్యుడు శ్రీ కూర్మాచార్యులు కూడా ప్రసంగించారు.

కాసరవళ ప్రతివక్ష నాయకుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు ఉద్యోగుల కోర్కెలను సమర్థిస్తూ ప్రసంగించారు, ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోరికలను ప్రభుత్వం ఎంతుకు అంగీకరించడం లేదో ఆశ్చర్యంగా ఉందన్నారు.

పొరుగురాష్ట్రాలతో సరిసమానంగా కరువు భత్యం పెంచాలి, వేతన సంఘంలో ఉద్యోగుల ప్రాతినిధ్యం ఉండాలని, హైదరాబాద్‌లోని ఉద్యోగులకు కేంద్రం ఉద్యోగులతో సరిసమానంగా ప్రత్యేకపు నిధి అలవెన్సు ఉండాలని వీరు ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

తీర్మానాన్ని శ్రీ తోట ఆనందరావు ప్రతిపాదించారు.

శ్రీ గాజుగోపాల్ వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో డచ్ నిపుణుని పర్యటన

ఏప్రిల్ మొదటి తేదీనుంచి అరవతేదీ వరకు కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 29— కేంద్ర ప్రభుత్వం నియమించిన వరదల నిరోధక సంఘం సభ్యుడు డచ్ నిపుణుడు శ్రీ క్లైనమాన్ ఏప్రిల్ మొదటితేదీ నుంచి అరవతేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

ఏప్రిల్ మొదటితేదీన ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తారు. కోదాడకు వెళ్ళేముందు రాష్ట్ర అధికారులతో చర్చలు జరపుతారు. కోదాడనుంచి విజయవాడ వెళతారు. రెండవతేదీన తుంగభద్ర ముడుగుకాల్వ, రేపల్లె ముడుగుకాల్వ, భట్టిప్రోలు ముడుగుకాల్వలను పరిశీలించి రాత్రికి విజయవాడ వస్తారు.

మూడవతేదీన కొల్లేరు వరను, ఉప్పుటేరు ప్రాంతాలను సందర్శించి భీమవరం వెళతారు. నాలుగవతేదీన "వై" ముడుగుకాల్వ, ఉప్పుటేరు ముడుగుకాల్వ, సముద్రంతో ముడుగుకాల్వలు చేరే ప్రాంతాలను సందర్శించి నర్సాపురం వెళతారు.

అయిదవ తేదీ ఉదయం తణుకు, తాడేపల్లిగూడెంలను సందర్శించి, తరువాత ఏలూరు వద్దగల, ముడుగుకాల్వలను పరిశీలిస్తారు. విజ్ఞేశ్వరం, విడదవోలు, తాడేపల్లిగూడెం సందర్శించిన తరువాత గన్నవరం మీదుగా ఇక్కడికివచ్చి అరవతేదీ రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

హైదరాబాద్‌లో "బాలల క్లబ్"

ఏర్పాటు చేయాలని పబ్లిక్ అకౌంట్సు కమిటీ సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— ఇక్కడి హుసేన్ సాగర్ దగ్గరనున్న ప్రభుత్వ భవనంలో గల బోట్ క్లబ్‌ను ఖాళీ చేయించి ఆ భవనాన్ని బాలల క్లబ్‌గా మార్చాలని పబ్లిక్ అకౌంట్సు కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

భవనపక్షాన శ్రీ తెన్నేటి విశ్వనాథం సమర్పించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో "బోట్‌క్లబ్" కథ ఈ విధంగా వుంది :

హైదరాబాద్‌లో ప్రభుత్వం తన స్థలంలో 1.04 లక్షల రూపాయల వ్యయంతో ఒక భవనాన్ని నిర్మించి ఒక ప్రయివేట్ బోటింగ్ క్లబ్‌కు, అనేక జాగ్రత్తగా పరిశీలిస్తారని అది పనిచేయనప్పుడు భవనాన్ని తిరిగి స్వాధీనం చేస్తారని ఇచ్చింది.

భవనాన్ని అయిదు సంవత్సరాలపాటు క్లబ్‌కు కేటాయించాలని, క్లబ్ యదార్థమైన చైతన్యం కలిగిన బోటింగ్‌గా పురోగమించేవరకు విలంబధనం వసూలుచేయకుండా మామూలు అద్దె విధించాలని, అక్కడనుంచి నెలకు 40 రూపాయల చొప్పున మామూలు అద్దె విధించాలని 1968 డిసెంబర్ 31 వరకే ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

బోట్ క్లబ్బు సరిగా పనిచేయని కారణంచేత ఏడాదిమైన అద్దె చెల్లించక పోవడం చేత మొత్తం అద్దె బకాయి రూ 7347 పి రద్దుచేసి రేటు ప్రకారం క్లబ్ నుంచి వసూలు చేయాలని 1961 నవంబరులో ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

క్లబ్ వారు "బోట్ క్లబ్"ను నిర్వహించక పోయినా వీరికి ప్రాధాన్యం యిస్తూ నెలకు 40 రూపాయల సాధారణ అద్దెను వార్జీసేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. భవనానికి మరమ్మతులుచేయించలేకపోవడం వల్ల ఇన్ని సంవత్సరాలుగా అద్దె చెల్లించలేదు. క్లబ్ సభ్యులు భవనం క్లబ్ అస్తి అని ప్రభుత్వం అస్తికాదని చెప్పడం కూడా జరిగింది.

ప్రభుత్వం వహిస్తున్న ఈ విధానానికి కమిటీ వారికి ఆశ్చర్యం కలగజేసింది.

క్లబ్‌ను ఖాళీ చేయించి భవనాన్ని బాలల క్లబ్‌గా మార్చాలని కమిటీ వారు సూచించారు.

హైదరాబాద్‌లో పరీక్షాధికారిపై దౌర్జన్యం

నిరసనను తెలియచేస్తూ అధ్యాపకుల సంఘం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుల అత్యవసర సర్వసభ్య సమావేశంలో 10 వ తేదీన వినాశకాలం గేటులో ఒక అధ్యాపకునిపై జరిగిన దారుణ చర్యను నిరసిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

అధ్యాపకుడు అరోజున విశ్వవిద్యాలయం పరీక్షలలో పరీక్షకుడుగా తన విధులను నిర్వహించడానికి వెడుతుండగా ఇద్దరు అజ్ఞాత వ్యక్తులు అతనిపై దౌర్జన్యం జరిపారని తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయం అధికారులు, శాంతి భద్రతల అధికారులు నేరస్తులను పట్టుకొడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా, ఆ తీర్మానం పేర్కొంటున్నది.

లక్షరూపాయల అస్తి విరాళం

హైదరాబాద్‌లో హరికిషన్‌సింగ్ వితరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— ఎడ్వోకేట్ శ్రీ హరికిషన్‌సింగ్ దానంచేసినలక్షరూపాయలకు మించిన విలువగల ఆస్తితో ఏర్పరచిన విద్యా ధర్మనిధికి నిన్న శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభోత్సవం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో ప్రసంగించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆనంతరామన్ దాన వితరణగురించి కొనియాడారు

పేద విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ఈ ట్రస్టు సహాయంగా వుంటుంది.

'గాంధీజీ' సంకలనానికి రాష్ట్ర ప్రభుత్వంచే ఏడువేల రూపాయలు మంజూరు

హైదరాబాద్, మార్చి 29— ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీపై సమావారం సేకరించి సంకలనం చేయడానికి 1964 లో ఏర్పాటుచేసిన సంఘం ఉద్యోగులకు 1964-65 లో జరుపుకునేందుకు ఏడువేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

మాజీగవర్నర్ శ్రీ వి రామకృష్ణరావు దీనికి చైర్మన్. ఈ పథకానికి 30 వేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

భారత వ్యవసాయ పరిశోధనసంస్థ క్షేత్రంలో పండించిన సంకర మొక్కజొన్నకండెలను చూస్తున్న రైతుబృందం

"రారావు" "రంగ"

మానం వున్నందున. జపానులోని చిన్న చిన్న రాసాయనిక పరిశ్రమలనుచూచి తెలుగు కోళాలన్న కాంక్షవున్నందున ఏడాది జపానులో వుండి భారతదేశం వచ్చి సుప్రసిద్ధ రసాయనిక శాస్త్రవేత్త డాక్టరు పి. సి. రాయ్‌తో కలకత్తాలో ఒక సంవత్సరం పనిచేశారు.

అత్తర్లు, అగ్గిపుల్లలు, వార్నిషులు, అద్దకం రంగులు మొదలయిన చిన్నయెత్తు పరిశ్రమలు ఆరంభించారు. తనే ఒక పరిశోధనాలయం స్థాపించి ఖనిజాలను పరిశీలించసాగారు. ఖనిజశ్లేషణలో గొప్ప శాస్త్రజ్ఞుడుగా గణతకెక్కారు.

1912 లో మద్రాసు వ్యవసాయశాఖలో అసిస్టెంట్ కెమిస్టుగా చేరారు. ఆ ఉద్యోగానికి కావలసిన విద్యార్హతలను ఈయనకోసం రద్దు చేసుకున్నారు ప్రభుత్వం వారు. "గంగగోవుపాలు గరిటెడైన చాలు" అన్నాడు వేమన. అనుభవమూ, విజ్ఞానమూ లేని డిగ్రీలు ఎన్ని వుంటేనేం?

1924 లో భారత వ్యవసాయ పరిశోధనసంస్థలో అగ్రికల్చరల్ కెమిస్టుగా చేరారు అదే సంస్థకు 1935 లో శ్రీ విశ్వనాథ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ సంస్థకు మొదటి భారతీయ డైరెక్టరు ఈయనే! ఎక్కడి టిదో తెలుస్తుంది.

మెట్రిక్, ఎక్కడి డైరెక్టరు పదవి-కాని ఎంతదాచిన కస్తూరి పరిమళం దాగుతుందా? విశ్వనాథ్‌గారి విస్తారమైన అనుభవం దేశభవిష్యత్తుకు ఎంతో తోడ్పడింది.

1936లో భారత వ్యవసాయ సంస్థకోసం ఆయన నిర్ణయించిన స్థలం. తదితర ఏర్పాట్లు ఈనాడు ఆ సంస్థ అరితలయినా కూడా విశ్వనాథ్‌గారి ఏర్పాట్లు సరిపోతున్నాయి అంటే వారి దూరదృష్టి ఎంత

శ్రీ మెరికాలో పత్రికలమ్మే బాలుడు అధ్యక్షుడయ్యాడని చదువుతుంటాము. ద్రోణాచార్యులను గురువుగా మనసులో అనుకుని, విలువిద్యలో ఏకలవ్యుడు ప్రవీణుడయ్యాడని మహాభారతం చెబుతుంది. ఇంచుమించు అంత ఆశ్చర్యకరమైన జీవితమే కీర్తిశేషుడు భాగవతుల విశ్వనాథ్‌గారిది.

1889 వ సంవత్సరంలో విశాఖపటణం జిల్లాలో జన్మించిన విశ్వనాథ్ మెట్రిక్ వరకే చదివారు. 14 వ ఏటనే మెట్రిక్ ముగించి. జపాన్ వెళ్ళారు : ఎందుకు? విశ్వనాథ్‌కు పారిశ్రామిక రసాయనిక శాస్త్రం అంటే అభిమానం వున్నందున. జపానులోని చిన్న చిన్న రాసాయనిక పరిశ్రమలనుచూచి తెలుగు కోళాలన్న కాంక్షవున్నందున ఏడాది జపానులో వుండి భారతదేశం వచ్చి సుప్రసిద్ధ రసాయనిక శాస్త్రవేత్త డాక్టరు పి. సి. రాయ్‌తో కలకత్తాలో ఒక సంవత్సరం పనిచేశారు.

అత్తర్లు, అగ్గిపుల్లలు, వార్నిషులు, అద్దకం రంగులు మొదలయిన చిన్నయెత్తు పరిశ్రమలు ఆరంభించారు. తనే ఒక పరిశోధనాలయం స్థాపించి ఖనిజాలను పరిశీలించసాగారు. ఖనిజశ్లేషణలో గొప్ప శాస్త్రజ్ఞుడుగా గణతకెక్కారు.

1912 లో మద్రాసు వ్యవసాయశాఖలో అసిస్టెంట్ కెమిస్టుగా చేరారు. ఆ ఉద్యోగానికి కావలసిన విద్యార్హతలను ఈయనకోసం రద్దు చేసుకున్నారు ప్రభుత్వం వారు. "గంగగోవుపాలు గరిటెడైన చాలు" అన్నాడు వేమన. అనుభవమూ, విజ్ఞానమూ లేని డిగ్రీలు ఎన్ని వుంటేనేం?

1924 లో భారత వ్యవసాయ పరిశోధనసంస్థలో అగ్రికల్చరల్ కెమిస్టుగా చేరారు అదే సంస్థకు 1935 లో శ్రీ విశ్వనాథ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ సంస్థకు మొదటి భారతీయ డైరెక్టరు ఈయనే! ఎక్కడి టిదో తెలుస్తుంది.

సంస్థలూ పనులే కాదు విజ్ఞాన విధిని కూడా ఆయన అంత ఘనంగాను ఉజ్జ్వలంగానూ అలంకరించారు. నేల పటిష్టంగా వుంటే, మేలురకపు వంగడాలే విధంగా ఎరువులో కలపవలసిన సేంద్రియ పదార్థ అవశ్యకతను గురించి ఆయన పరిశోధనలు చూశారాయికి. మొక్కల పోషణకు చాలా ముఖ్యమైనవి. వ్యర్థాలు పోయే వాటినుంచి ప్రయోజనం సాధించడం ఆయన సేసిన మరొకకృషి జొన్నమంచి "మాల్ట్" తీయడం, బెల్లం తయారీలో రంగు తగ్గించడానికి వాడే "కార్బన్"ను పర్తి ఊటనుంచి తీయడం, స్థానికంగా లభ్యమయే వస్తువులనుంచి కృత్రిమపు రబ్బరును తయారుచేయడం. ఇవన్నీకూడా భాగవతుల విశ్వనాథ్‌గారి బహుముఖ ప్రజ్ఞకు బలమైన తార్కాణాలు.

"ఒక పైరుకుసేసే ఎరువు ప్రభావం ఆ పైరు విత్తనాలమీద ఎలావుంటుంది?" అన్న విషయంపై ఆయన వ్రాసిన వ్యాసం జగత్ప్రసిద్ధ పొందింది. దానిని భారత ప్రభుత్వ వ్యవసాయశాఖవారు ప్రకటించగా, జర్మను దేశంవాళ్ళు ప్రత్యేక అనువాదతీసుకుని ఆ వ్యాసాన్ని తమభాషలో అనువదించి ప్రకటించుకున్నారు. 1932-34 లో "మొక్కనుంచి పోవక పదార్థాలు నేలలోకి పోవడం" మీద విశ్వనాథ్ ప్రతిపాదించిన సిద్ధాంతం ఈనాడు ప్రపంచం నలుమూలలా జరిగిన పరిశోధనలచే ధృవపరచబడింది !! ఎంతో సమాచారం పేరించి తోటివారి సాయంతో వివిధ రకాల నేలలను సూచించే భారతదేశపు దేశపటం తయారు చేశారాయన. భూశాస్త్రంలోనూ, వ్యవసాయ, రసాయనిక శాస్త్రాలలోనూ అయిన అనేక నూతన పరిశోధనలకు నాంది పలికి మార్గదర్శకులయ్యారు.

ఇటువంటి అసమాన శేముషీ సంపన్నుడికి, అనవరత కార్యదక్షుడికి వచ్చిన పదవులు, పురస్కారాలు ఎన్నో! భారత వ్యవసాయ పరిశోధనా సంస్థనుంచి విరమించిన తర్వాత మద్రాసులోను, రాజస్థాన్‌లోను వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గాను, వారణాసిలోని హిందూ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ అధ్యాపకుడుగా, అక్కడే వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా, 1948-49 లో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థలోను, మరొక అంతర్జాతీయ (ఇకేఫ్) సంస్థలోను విశేషజ్ఞ సభ్యుడుగాను వున్నారాయన. "బాష్పవ్యవసాయ కళాశాల" పిరూ, శ్రీ కొంతి రమ్మూర్తిగారి కలనిపెట్టిన భిక్ష!

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు "డాక్టర్ ఆఫ్ సైన్సెస్" అనే గౌరవ బిరుదు ఇచ్చి తన్ను తాను సత్కరించింది. విశ్వనాథ్‌గారివద్ద విద్య నభ్యసించిన వారెందరో నేడు దేశమంతటా వ్యవసాయరంగంలో పెద్ద పదవులు నలంకరించి వున్నారు.

అనేక సంఘాలలో సభ్యుడుగా జపాన్, చైనా, ఇరాన్ వంటి దేశాలెన్నో వెళ్ళారాయన. చివరిదాకకూడా నిశితమైన వైజ్ఞానిక దృష్టి, అనుదిన కార్యదీక్ష చూపిన కర్మయోగి అయిన.

విశ్వవిద్యాలయాల స్థాయిలోనే కాదు, ఢిల్లీలో ఆంధ్రుల పిల్లలకోసం పాఠశాల నారంభించడంలో కూడా ఆయన చేసిన కృషి అమోఘం. ఢిల్లీలోని దక్షిణ భారతీయుల సంఘానికి, ఆంధ్ర సంఘానికి, ఆంధ్ర విద్యా సంఘానికి అధ్యక్షుడుగా సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనే వారాయన. జీవితంలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

మహిళలు - రచనా వ్యాసంగం

★ శ్రీమతి అడవికొలను పార్వతి ★

రచనేదంతా ఇంగితం కాదు. అలాగే "వ్రాసేదంతా రచనకాదు." "కవితయార్థ ప్రతిపాదకం వాక్యం కావ్యం" విశిష్టమైన కావ్యమని అన్నారు. కావ్యాని కయినా కథకయినా, వ్యాసానికైనా ప్రయోజనముండాలేయన్ను. శిక్షణేయన్ను, హృద్యరంజకమై యుండాలేయన్ను. మనం కానేపు మన సమస్యలని మరచిపోయి శీలికగా వస్తుగలుగుతాం. ఇప్పుడిప్పుడే మనమహిళలు, తప్పటడుగు వేసే పాపాయిలా రచనా వ్యాసంగంలో ప్రవేశిస్తూ సంఖ్యని కూడా వృద్ధి చేసుకుంటున్నారు. మంచి రచయితల సంఖ్య స్వల్పంగానేవుంది. ప్రసిద్ధ రచయిత రోమా రోలా, రచన బాధలను మరిపించి, పరతోషం ఇస్తుందన్నారు. గొప్ప వ్యాస రచయితలు ఒకే విషయంమీద అల్పమైన మాటలతో, అనల్పమైన భావాన్ని వ్యక్తీకరింప గలరు. చిన్న విషయం తీసుకు పరిగి, పెంచి పెంచి చేజేతు పొడగించాగలరు.

రచయిత పుండవలసిన ముఖ్య లక్షణం ఇంకోటివుంది. సాధారణంగా యెవరి రచనలలో లోపాలు వారికంత తెలియవు. మనకన్నా పెద్ద రచయితలవద్ద. మన లోపాలు తెల్పుకు సవరించుకుంటూ వారి స్థాయి నందుకొనడానికి కృషిచేయాలి. రచయిత యెప్పుడూ పెరగాలి. ఆ పెరగడం అందుగా క్రమబద్ధంగా వుండాలి గాని, అతివేగాని చెట్టు పెరిగి నట్టు కాదు. సామాన్య మానవుల పొగడ్తలకు పొంగి, నానిన్ని రచనలు అచ్చయ్యాయని, ఇంకా నేనేదో రాసినా పరవాలేదని అటే ఆలోచించక మంచి గ్రంథాలు చదివి వివయవిజ్ఞానం, కొత్త కొత్త సంగతుల మీద కిల్లించుకోక, వున్నరంపె వారి పురోభివృద్ధి అంతటితో ఆగిపోతాయి. నలుగురు మామూలు మనుష్యుల పొగడ్తకన్నా ఒక పెద్ద రచయిత విమర్శ మనకి మేలు.

మస్తిష్కంలోకి వచ్చే భావనేరికి లేదా "కూపు" ఇచ్చి, దాన్ని మళ్లీ "ఫెయిర్" (సాపు) రాసివ్వడం ఒక క్రమం ఇచ్చి ఎడమడుగా చక్కని దస్తూరితో రాయాలని పేరే విద్యక్కర్లేదుగా! మంచి రచయితగా వుండాలంటే చాలా కృషి అవసరం. మన భాషలో గొప్పవారు వ్రాసిన పుస్తకాలన్నీ మనం మంచి పత్రికలన్నీ మనం చదవాలి. ఆ చదివినప్పుడు ఆ రచయితల శైలి నిర్మాణం, కథనాని గేయంగాని, వ్యాసంగాని నిరూపించినతీరు చెప్పదలచుకున్న విషయం పాఠకులకు వినుగురాకుండా, అక్షరజీయంగా వుందా లేదా? ఇవన్నీ మనం గమనించాలి.

అప్పటికప్పుడు చదివి మర్చిపోయేవాడు సామాన్య పాఠకులు లోకువ. పరిశీలించి హృదయానుభూతిపొంది జ్ఞానకం వుంచుకొన్నవాడు ఉత్తమ పాఠకులు. రచయిత అయినవాడు ఉత్తమ పాఠకులు, మంచి పుస్తకాలు చదివినా ఉత్తమ రచయిత అయేందుకు కూడా, తగిన శ్రద్ధతో, ఆయాగ్రంథాలు చదవాలి. రచయిత హృదయానుభూతి రచనలో ప్రతిబింబించాలి. మంచికీ చెడుకీ స్పందగల్గిన హృదయం, సజీవమైన భావ, అపారమైన భావ సంపద వున్నవాళ్ళు రచయితలవుతారు. అరుణోదయ సమయంలో, తరులతా జొంపాలమీద తుషార బిందువుల నవలోకిస్తూ వస్తూన్న గులాబీ పెరికి వస్త్రాన్ని అరుణోదయాన్ని చూస్తారనుకోండి చాలామంది. కొందరు ఆ అనుభూతిని వట్టించుకోరు. మరి కొందరు ఆ ప్రశాంత వాతావరణానికి ముగ్ధులవుతారు. మంచి రచయిత ఆ అనుభూతిని తాను పొందుతూ ఇతరులకు కూడా తన రచనలద్వారా అందచేస్తాడు. కాలపేపాకికి, మనళ్ళంతికేకాక, పుత్తడు రచయిత, ప్రాణాధారంగా పుస్తకాలను వతిస్తాడు. చవకబారు సాహిత్యంకాక, మన మేదకి నవిచేస్తే, మన తీవ్రానుభూతిని కురిచేసి, మనం చక్కగా ఆలోచించగల గ్రంథాలను మనం ఎన్నుకోవాలి. కమ్యూనిజం జనకుడు "కారల్‌మార్క్సు", లండన్ గ్రంథాలయంలో అల్లా కాలమానం చేసుండా హుచుని చదివేవాడట. ఇంక పొద్దుపోయింది కదా పుడు వెయ్యాలని, కాపలా అతను చెబితే గాని, ఆయనకి తెలిపేదికాదుట. సాహిత్య విషయాలు, రచయితలకు, వాళ్ళ గొడవలలో వాళ్ళు వుంటే బయట ప్రపంచంసంగతే మర్చిపోతాడు.

మన స్త్రీలలో చాలామందికి సాహిత్యం పనదేశం. ప్రపంచ వివయాలు తెలుసుకోవాలి లేదు. అవ క్తివున్నవారికి కూడా అసే అడ్డంపడుతున్నాయి. పెద్ద రచయిత లెక్కువమంది పురుషులలోనే వున్నందువల్ల, మనకు మీదమండున్నవారితోనైనా, మనం పంచాలి అయా మెలకువలు తెల్సుకుందామన్న అంశిక కట్టుబాట్లు వ్యతిరేకంగా వున్నాయి. తరుచు యువతీయువకులు ఇలా వాళ్లడిన ఇంటా బయటా అవమానాలు పడుతారు. స్త్రీలను సోదరిభావంతోకూడా చూడలేక. ఇంక గ్రంథాలయాలో స్త్రీలకోసం ప్రత్యేకం కూర్చుని చదువుకునేందుకు వీలుగా గదులు ఏర్పాటు చేయకు. అని తెలిసేకాలం స్త్రీలకు సవివేకజ్ఞానంవేళ స్త్రీలకోసం కాలం కేటాయించి. స్త్రీ నిర్వాహకురాలిని యేర్పాటు చేసిన స్త్రీకి చదువుపాయంగా వుంటుంది.

సంవార గ్రంథాలయాలకు రాలేని స్త్రీలకు వీలుగా వుంటుంది మగవారిలో సాహిత్యంఅంటే ఇష్ట మున్నవారికి కూడా గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకం ఇంటికితేవడానికి తీరదనికిలేకపోవచ్చు. క్రాంతి పైపైరీతి పిరివిగా వుండాలి, మన్యాహ్నం స్త్రీలకు గ్రంథాలయాలలో కాలం కేటాయించవలసిన దవి అడుగగా, అంత వత్పాహంగా వచ్చే స్త్రీలు లేరంటున్నారు. అయినా దవి మొదలెట్టిన, నలుగురికి తెలియవరచిన క్రమేణ వచ్చేవారి సంఖ్య పెరగవచ్చు.

ప్రాచీన యూరు పండితుడు "జూడాఇబ్నెన్ టబ్బన్" ఇలా అంటాడు: బిందుమిత్రుల నవ్వ విశాలమైన తోటలో పరివృక్షాలకన్న. చక్కని "బీరువా"లోని పుస్తకాలదగ్గరే మూయమే పండితుడైన వానికి ప్రాణప్రియమైనట్టిది". రాజభాష ఒకటి వుండడం అవసరమైనని ఎక్కువభాషా పరిజ్ఞానం కూడా మంచిదే. మన తల్లి భాష అయిన తెలుగులో మన ప్రాంత వ్యవహారాలు సాగిన సౌకర్యం ఎక్కువగావుంటుంది. "చేళ భాషలందు తెలుగు లెస్స" అని కదా! ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం వున్న మహిళలు చాలా తక్కువమంది వున్నారు. విదేశాలలోని కవులను మించినవారు మన పూర్వకవులు వున్నారు మన భావలో సారవత్వం మనం అందరూ చదివి ఆనందంపొందాలి. బెల్గ్రేమ్ పారాలు. చదియార్థరి పారాలు ఇంకా ఇలాంటి కొయ్యలన్నీ వాటి వివరాలు ఆంగ్లంలో వ్రాసివుంటాయి. సంతకం తెలుగులో పెట్టినా ఆంగ్లం రానివారు యింకోకరి సాయంలేదే అవ్యవహారాలు చూసుకోలేపండా వున్నారు. తెలుగుభాషలో ప్రావీణ్యంవుంది, మంచి మేధస్సువున్న వారికికూడా ఇంగ్లీషు రాకపోతే మంచి ఉద్యోగాలురావు గౌరవంకూడా తక్కువే. మన భాషలో ప్రైవుమిచనులున్నా, దాలామట్టుకు అందరికీ వీలుగా వుంటుంది. ముఖ్యంగా రచయితల పయంలో డిగ్రీలు చూడడం అవసరం. పాలమంది ప్రసిద్ధ రచయితలు డిగ్రీలు లేనివారే. ప్రతిభ రచనలో ఎంతవుంది అదే చూడాలి. పాఠకుల చదువలనుంచి, మన సాహిత్యం, రచనా వ్యాసంగం పిల్లలలో అభివృద్ధి చెందేలా కృషిచేయాలి ఆసక్తివున్న వారికి ప్రత్యేకం పుస్తకాలిందపెట్టి వారికి ప్రోత్సాహం ఇవ్వడం. ఈ తరం మధ్య వయస్సు గృహిణులకు మేధ, పరాయి భాష అధికారభాషగా వుండడం నుంచి సంధానికి, ఎక్కువ ఉపయోగంగా లేకు. రచన యందు అభిమానం వుందే కొంత తోడ్పాటు ఇస్తే పైకి దాగల రచయిత లెందరో నేడు ఉన్నారు, ఇలాంటి వారికి, మధ్యాహ్న సమయాలలో (స్త్రీలకు) చిన్న పాఠశాలలింద పెట్టి వారి కృషి అభివృద్ధి చేసుకోడానికి తోడ్పాటు ఇస్తూ ప్రముఖ రచయితలను మధ్య మధ్య ఆహ్వానిస్తూ ఉపన్యాసాలు ఇప్పించిన, వారు అచిరకాలంలో మంచిరచయితలు కాగలరు. ప్రసిద్ధ రచయిత "గోర్కీ" ఎన్ని కథలు వ్రాసినా అవేదన తీరక, అభిరుచి తన భావాలు స్వచ్ఛంగా చెప్పేందుకు వ్యాసాన్ని ఎన్నుకొన్నారట. కథకులు కవులందరూ అవకపోవచ్చు వ్రయత్నిస్తే మంచి వ్యాసకర్తలు చాలామంది అవవచ్చు. యువ నవ రచయితలని కూడా పెద్ద రచయితలు, పేరు వారు ప్రోత్సహించాలి. అచ్చయిన తన రచనలు గల సంచిక విడిగా రచయితకి పేరరవారు అందచేయాలి. సాంఘిక సంపన్న వారికి, వారికి రచన అక్కరలేక పోయినప్పుడు వారి తమ శ్రీలాన్ని చేతులారా నాశనము చేసుకొనే అవకాశాలు ఎందరో!

మగవారికి, ఆడవారికి కడిచెయ్యి దడుచెయ్యికి ఎంత భేదం వుందో అంత భేదంవుంది. వారితో కలసి పనిచేస్తున్నప్పుడు ఎప్పటికప్పుడు తాము ఎన్నడు? అనే ప్రశ్న వేసుకొంటే ఈ తప్పులుదుగు నుంచి తప్పించుకొనే మార్గం దొరకుతుంది.

ఆడవారి బ్రతుకు అరిటాకు వంటిది. అరిటాకు పెళ్లి ముల్లుమీద పడ్డా, ముల్లు అరిటాకునే గుచ్చు కొన్నా అరిటాకుకే ప్రమాదం. అలాగే స్త్రీ పురుషుని ప్రేమించినా పురుషుడు స్త్రీని లొబరచుకొన్నా "స్త్రీ"కే ప్రమాదం అనే విషయాన్ని మర్చిపోకున్నారు.

స్త్రీ చేసినదాంకి లోకం క్షమిస్తుందా? లేదు రూపాయికి ఒక పైసా వంతు అయినా సంపం క్షమించదు.

కాని అదే పురుషుడు అయితే రూపాయికి పదహారణాల వంతు సంపం క్షమిస్తుంది.

ప్రాణంకంటె అధికమనుకొన్న "ప్రేమ" విషయమయితే అమాయకులైన ఆ యువతులకి అది అవమానకరమేకదా! చివరకి బ్రతుకు కూడా భారమవిస్తుంది. ఇటువంటి వారికి ఆదరాభిమానాలే దూరమవుతాయి.

అందుకనే ప్రతి యువతి "తాను ఎవ్వరు" అనే ప్రశ్న వేసుకోక తప్పదు. యువతులు తమ హృదయాలవంత చొకగా అర్పించుకోవడం, మెరిసేవంతా బంగారమని భ్రమించడం పొరపాటు.

ప్రతి యువతి తన "శీలాన్ని" కాపాడుకొంటూ తన శక్తి సామర్థ్యాలతో గౌరవం కీర్తి సంపాదించాలి. ప్రతిస్త్రీ తనకొక జీవితం. ఆ జీవితానికొక కర్తవ్యం, వ్యక్తిత్వం ఏర్పరచుకొని వాటిని నిలుపుకోడానికి ప్రయత్నించాలి.

మనకు ఎదురయ్యే సమస్యలు స్త్రీలు ఐక్యమత్యంతోఎదుర్కొంటేపరిష్కరించుకోనవచ్చు ఈ సమస్యలు చట్టాల తోతీరిపోయేవికావు. సంస్కారంచేత చక్కబడాలి.

మహిళాపంచాయతీకి కార్యాలయం

బి సావరంలో శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, మార్చి 29—రాజోలు పంచాయతీ సమితికి చెందిన బి సావరం గ్రామంలో నిర్మించబోయే పంచాయతీ కార్యాలయానికి సమితి అధ్యక్షులు శ్రీ మంగెన వేణుగోపాలం శాస్త్రోక్తంగా ఇటీవల శంకుస్థాపన చేశారు. పంచాయతీ సర్పంచ్ శ్రీమతి వెల్లంకి పాలి సావిత్రి, శ్రీ సూర్యనారాయణ అహూతులకు స్వాగతం చెప్పారు.

బి. సావరం పంచాయతీకి అంతరూ మహిళలే ఏకగ్రీవంగా ఎన్నికయిన విషయం "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే.

అంచులకు డిజైన్

—కాసం యాదగిరి, ఖమ్మం

రేడియో కవర్లకు డిజైన్

—సి. భారతి, హైదరాబాద్

కలం స్నేహం

ఈరోజులలో కలం స్నేహం బహు ప్రచారంలో వుంది. ఈ కలం స్నేహం విజ్ఞానాభివృద్ధికోసం ఏర్పాటు చేశారు మన పెద్దలు. విదేశీయులతో స్నేహంచేసి మనకు తెలియని విషయాలు తెలుసుకోడం, విదేశీయులకు మనదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు తెలియజేయాలంటే కలం స్నేహం ముఖ్యసాధనం.

మనవాళ్ళు విదేశీయులతో స్నేహం ఎక్కువగా చేయడం లేదు. ఆడవారు కూడా చాలా తక్కువ. మనకు పత్రికలలో విదేశీయుల ఎడ్రెస్‌లు ప్రచురించడం. ఇంగ్లీషు పత్రికలలో ఎడ్రెస్ నేకరించి ఉత్తరం వ్రాసినా అసలే జవాబు రాకపోవచ్చు. విదేశీయులకోసం మంచి ఉత్తరాలు వ్రాయాగలగుతుంది? ఆ అమ్మాయి ఎంత మందికని జవాబు వ్రాయగలగుతుంది? తనకు నచ్చిన ఇద్దరు నలుగురికి మాత్రమే జవాబు యిచ్చి స్నేహం

కుమారి

సరస్వతీరావ్

ప్రారంభిస్తుంది. మిగిలినవాళ్ళు ఎదురు చూచి చూచి ఆశ వదులుకొంటారు. విదేశీయులకు ఉత్తరాలు వ్రాయాలి. ఇది కొంచెం శ్రమతో కూడిన పని

కొన్ని తెలుగు పత్రికలు బాలబాలికలపై కలం స్నేహం వాంఛించేవాళ్ళ చిరునామాలు ప్రచురిస్తున్నాయి. అమ్మాయిలు అమ్మాయిలతోనూ, అబ్బాయిలు అబ్బాయిలతోనూ స్నేహం చేసినంత వరకూ బాగానేవుంటుంది. "స్త్రీతో మాత్రమే స్నేహాన్ని వాంఛిస్తున్నాను" అని అమ్మాయిలు వ్రాసినప్పటికీ అబ్బాయిలు (కొందరు మాత్రమే) అమ్మాయిలకి ఉత్తరాలు వ్రాస్తున్నారు. ఈ అబ్బాయిల ఉత్తరాలు చాలా తమాషాగా వుంటాయి.

"...పత్రికలో మీపేరు చూచాను. మీ హాబీస్ నా హాబీస్ ఒకటే..." అంటూ ప్రారంభించి ఉత్తరంవ్రాస్తాడు. ఇవతల వాళ్ళకి స్టాంప్స్ ఖర్చులేకుండా స్టాంప్స్ అంటించి ఎడ్రెస్ వ్రాసిన కవర్ కూడా పంపాడు. అంతటితో ఆపేస్తే వాళ్ళకి మనవాళ్ళ గొప్పతనం వుండదేమో, నాలుగైదు నెలల వరకూ ఉత్తరాలు వ్రాస్తూనే వుంటారు కలంస్నేహం చేయమని ప్రార్థిస్తూ. అంత యిష్టంవున్న మహనీయులు స్త్రీ స్నేహాన్ని వాంఛించడం ఎందుకు? తన అభిరుచులతో సరిపోయిన పురుషుడితోనే కలం స్నేహం చేయవచ్చు గదా?

ఇంకోరకం వాళ్లు వున్నారు. వీళ్ళు అతి తెలివి వుపయోగిస్తారు. మొదట పెద్దమేడ చిత్రంగా వుంటుంది. "మీరు వ్రాసిన ఉత్తరం అందింది" అంటూ ప్రారంభిస్తారు. ఎంత మోసంగా వుందో చూడండి. అలాంటి ఉత్తరాలు ఇంట్లో పెద్దవాళ్ళు చూస్తే అపిల్లగతి ఏమవుతుంది? అవన్నీ ఆలోచించలేని అజ్ఞానులుకాదు పురుషులు అన్నీతెలిసే వ్యర్థప్రయత్నాలు చేస్తారు.

మరోరకం ప్రబుద్ధులు అమ్మాయిలకి యిష్టం లేకపోయినా ఉత్తరాలు వ్రాస్తారు. కవర్‌మీద అమ్మాయి పేరు వుంటుంది. వారే అమ్మాయేగదా అని కవర్ చింపి చదివితే లోపల అబ్బాయి వ్రాసిన ఉత్తరం వుంటుంది. "మా ఇంట్లో పెద్దవాళ్ళు అనుమానం పడకుండా కవర్‌మీద అమ్మాయిపేరు వ్రాశాను. అందుకు నన్ను క్షమించి ఉత్తరం వ్రాయప్రార్థన" అని వ్రాస్తారు. వీళ్ళ తాత్పర్యమేమిటో పరమాత్మకే ఎరుకగా తెలియాలి.

అమ్మాయిలు ఈ ఉత్తరాలు చూచుకొని ఏమాత్రం జవాబివ్వకపోయినా అబ్బాయిలు ఈ అమ్మాయిల విషయం మరచిపోకుండా న్యూయియర్‌కి గ్రీటింగ్స్ పంపడం, అప్పుడప్పుడూ పుస్తకాలూ, పెయింట్‌చేసిన చిత్రాలు, ఏమిటేమిటో ప్రజెంట్ చేస్తూ వుంటారు. ఉత్తరాలూ, గ్రీటింగ్స్ అందుకున్నామో లేదోనని రిజిస్టర్ పోస్టు చేస్తూంటారు. ఎంతసేపూవాళ్ళ అవసరాన్నే చూసుకొంటారుగానీ యివతలవాళ్ళ విషయం ఏమాత్రం ఆలోచించరు.

అతి ప్రమాదకరమైన వ్యక్తులు కొందరున్నారు. "అమ్మాయిపేరుతో అమ్మాయిలకి ఉత్తరాల వ్రాయడం ప్రారంభిస్తారు. స్నేహం బాగా అభివృద్ధి అయినతర్వాత అమ్మాయిలని పొటోపంపమని అడుగుతారు. పాపం వీళ్ళకేం తెలుసు అవతలవారు అమ్మాయి కాదని వెంటనే పొటో పంపి, "మీ పొటోకూడా పంపండి" అని వ్రాస్తారు. ఆ ప్రబుద్ధుడు చెల్లెలో, అక్కడో పొటో పంపిస్తాడు. ఎంత కాలమని ఈ ఉత్తరాలు వ్రాస్తారు? అప్పటికప్పుడే నిజం బయటపడకపోయినా ఆ తర్వాతనైనా తెలుస్తుంది.? అమ్మాయి పేరుతో మోసగించిన అబ్బాయిని అమ్మాయిలు క్షమిస్తారా? అన్నీ తెలిసి ఆడపిల్లల జీవితాలతోనే చెలగాటం ఆడాలని ప్రయత్నిస్తారు అబ్బాయిలు. దీనివలన వాళ్ళకి వచ్చేలాభం ఏమిటి?

కొందరు అమ్మాయిలు ఇష్టపడే అన్నయ్యలతో కలం స్నేహం చేస్తారు. "అబ్బాయిలు ఇంటికివచ్చేందుకు అనుమతి ఇవ్వను" అని ముందే పత్రికలో తెలియజేసినా ఈఅన్నయ్యలు "చెల్లి మీయింటికి వస్తాను" అని రామాయణం మొదలు పెడతారు. చెల్లి దగ్గరనుంచి అనుమతి వచ్చినా రాకపోయినా తిన్నగా అమ్మాయి ఇంటికి వచ్చేస్తారు. అలా ఒకసారివస్తే ఆందం ఏమంటుంది. నెలకి వీలయినన్నిసార్లు దండయాత్రలు సాగిస్తారు. వినుగు పుట్టిన అమ్మాయి మాట్లాడకుండా మానివేసినా వీళ్ళ కాపట్యం వీళ్ళు నడుతూనే వుంటారు.

మహామహా తెలివిగలవాళ్ళమని అనుకుంటున్న అబ్బాయిలు క్రోత్తపద్ధతి అవలంబిస్తున్నారు. పత్రికలకు తడుపేసి అమ్మాయి పేరుతో ఇస్తారు. వీళ్ళ రహస్యం మాత్రం ఎన్నాళ్ళు దాగివుంటుంది.

"స్త్రీతో స్నేహాన్ని మాత్రమే వాంఛిస్తున్నాను" అని వ్రాసిన అమ్మాయికి ఉత్తరాలు వ్రాసే అబ్బాయిలు ఒక్కసారి వాళ్ళు ఏం కోరుతున్నారో ఆలోచించుకొంటే మంచిది.

ఈ ఉత్తరాలకి ఆ అమ్మాయి జవాబు యిస్తుందా?

ఇంట్లో పెద్ద వాళ్ళు ఈ ఉత్తరం చూస్తే ఆ అమ్మాయి గతి ఏమిటి? ఈ స్నేహం ఎంతకాలం నిలుస్తుంది?

నిజం తెలిసినవెంటనే ఆఅమ్మాయి క్షమిస్తుందా?

ఇట్టివాటిని ఆలోచించుకోండి. ఈ అబ్బాయిల కొందరపాటు మన పెద్దవాళ్ళతో తిట్లు తిన్న, అమ్మాయిలు చాలామంది వున్నారు. మావలన అమ్మాయిలు ఇంట్లో వాళ్ళతో చివాట్లు తింటున్నారు. ఏడుస్తున్నారు. అంటే మీకు బాగా వుండదా? బాలికల మధ్య కలం స్నేహం వృద్ధి పొందాలంటే ముందు అబ్బాయిల అడ్డుతొలంగాలి.

పత్రికలలో కలంస్నేహం సంఘం అన్నయ్యలు, స్త్రీలు, పురుషుల స్నేహాన్ని కోరుతున్నప్పుడు తల్లి లేక తండ్రి అనుమతి తీసుకున్నట్లుగా ఎవరైనా సంతకంకావాలంటున్నారు. ఇవివాలామంచి పని. తెలిసీ తెలియని వయసులో అబ్బాయిలతో స్నేహం చేసిఅనేక అర్థాలకు దారి తీయకుండా ఈ పని చేస్తున్న పత్రికల అన్నయ్యలు అభినందనీయులు.

కలంస్నేహితుల సంఘ సభ్యులు కొందరు మీటింగ్స్ ఏర్పాటుచేసుకొంటూ వుంటారు. అబ్బాయిలు ఎడేబాద ఏదో వాళ్ళు పడక అమ్మాయిలనుకూడా ఆహ్వానిస్తూ వుంటారు పెళ్ళకపోతే "కల్చర్ లేదు" అంటారు. పేర్లు—అక్కడ ఆ మహాసభకి పెద్దఅంటూ ఎవరూ వుండరు. ఈ అబ్బాయిలే పెద్దలు ఎవరి యిష్టంవచ్చినట్టు వాళ్ళు ప్రవర్తిస్తున్న ఇలాంటి మీటింగ్స్‌కి అమ్మాయిలను ఆహ్వానించి యిబ్బందిపెట్టడం నిమాత్రం భావ్యంగా వుండదు.

ఇందరు వాళ్ళు వయ్యూరులో అమ్మాయిలతోనూ, బెజవాడ అమ్మాయిలు, గుంటూరు అమ్మాయిలతోనూ స్నేహం చేస్తూవుంటారు. ఇంత దగ్గర వూళ్ళలో పాల్గొని పుత్రాలు వ్రాసుకొని ఏం విజ్ఞానం సంపాదించగలేం. మంచి స్నేహాన్ని మాత్రం సంపాదించుకోగలమేమో.

మన తెలుగు పత్రికలు నీలయినప్పుడు విదేశీయుల పిల్లల చిరునామాకూడా ప్రచురిస్తూవుంటే చాలా బాగుంటుంది.

కలం స్నేహం ద్వారా హృదయ వలయాన్ని అనుంగ్గాంతో పాటు విజ్ఞానంతో కూడా నింపుకోవాలని ప్రయత్నించినప్పుడే "కలంస్నేహం" విజయవంతమవుతుంది.

వనపర్తి, మార్చి 29— ఇక్కడి 'జ్యోతిర్మయి' సమితి ఆధ్వర్యాన పానుగంటివారి శతవార్షిక జయంతి వచ్చేనెల మూడవ శేదీ సాయంత్రం పాలిటెక్నిక్ కాలేజీలో శ్రీ తెరామిరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ ముదిగొండ వీరభద్రయ్యశాస్త్రి ప్రసంగిస్తారు.

గృహ వైద్యం:

కడుపులో పుండ్లు - 3

జీర్ణాశయములోని పుండ్లను గురించి ఇంతవరకు తెలిసికొంటిమి. ఇక చిన్నప్రేవులలోపుండ్లనుగురించితెలిసికొందాము. జీర్ణాశయములోని పుండ్లు ఏకారణముచేత కలుగునో అదే కారణముచేత కూడా ఈ పుండ్లు చిన్నప్రేగులలో ఏర్పడును. ఎక్కువగా అమ్లము ఉత్పన్నమగుటచేతను, కారము, మసాలాదినులు తినుటచేతను, ఈ పుండ్లు కలుగును. బీడీ, సిగరెట్లు, చుట్ట కాల్చుటచేత కూడా ఈ పుండ్లు ఏర్పడునని కొంతమంది గ్రహించి వ్యాపించవచ్చును. రాత్రిపూట భోజనంచేసి నిద్రపోయిన రెండుగంటలకు నిద్రనుంచి లేపును. వెంటనే పాలుగాని ఏదైనా ఆహారము తీసుకొనిన వెంటనే తగ్గిపోవును. అకలి మామూలుగనే యుండును. సామాన్యముగా రేవన బద్ధకము ఎక్కువగా నుండును. విరోచనము వలుపుగ నుండును. బరువుపుగ్గుట, బలహీనముగా నుండుట తటస్థించదు.

నొప్పి ఆకలివుంటవలె నుండుకు. నొప్పి సామాన్యముగా రగిలిగి తగిలినప్పుడు ఎక్కువగా నుండును. వేనవిందు నొప్పి తక్కువగా నుండును. మానసికాందోళన కలిగినప్పుడా నొప్పి తీవ్రరూపమున దరించును ఎక్కువగా ఆహారము తీసుకొన్నను, చుట్ట బీడీ, సిగరెట్లు తాగినను, మద్యపానము సేవించినను నొప్పి ఎక్కువగును. ఎక్కువేళ్లొట్టి తినినవెంట చిన్న ప్రేగులలో పుండు ఉన్నట్లు స్పష్టముగా కనబడును జీర్ణరసములతీసి పరీక్ష చేసినకూడ లక్షణములను గుర్తించును.

నివారణ చర్యలు: సామాన్యముగా రాత్రపుడు సేవించి నిద్రాంతి విచ్చిన ఈ చిన్నప్రేగులలోని పుండ్లు పూర్తిగా మానిపోయి సంపూర్ణ ఆరోగ్యమును పొందవచ్చును. లేక ఎడం పుండు పగిలి అకస్మాత్తుగా మరణించవచ్చును లేక పుండు వందలి రక్తనాళము పెట్టి రక్తము స్రవించవచ్చును కాని ఈ పుండ్లు కాన్సర్ అగుటకు ఏమాత్రమును కావు లేదు.

చికిత్స : వెంటనే మద్యపానము, ధూమపానముపేసేటివలెము సంపూర్ణమైనవిశ్రాంతి నివ్వవలయును జీర్ణాశయం లోని పుండ్లకు ఏవిధమైన చికిత్స ఆచరించెదరో అదే చికిత్స దీనియందు కూడా ఆచరించవలెను. మామూలు చికిత్సకు తగ్గని యెడల అపరేషను చేయించుకొనుట మంచిది.

డాక్టర్
త్రివురనేని
వెంకటేశ్వరరావు
ఎం. బి. బి. ఎస్.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎమ్. ఇ. పరీక్ష ఫలితాలు

వాల్తేరు, మార్చి 29—1984 వ సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలలో జరిగిన ఎమ్. ఇ. పరీక్షలలో ఈ క్రింది నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారని రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు

ఎమ్. ఇ. (మొదటి సెమిస్టరు)

ఎలక్ట్రికల్ ఇంజనీరింగు బ్రాంచి

(ఎ) ఎలక్ట్రికల్ మెషీన్లు

మొత్తం పరీక్ష : 14 మార్కులకు
ఎడ్వాన్స్‌డ్ మాథమెటిక్స్ 1 : 17 మార్కులకు
మెటీరియల్స్ సైన్సులజీ (ఎలక్ట్రికల్) : 15 18
ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్‌థియరీ : 15 18 17
ట్రాన్స్‌ఫార్మర్స్ ఇన్‌లీనియర్ సిస్టమ్స్ : ఎవరూలేరు.
సెర్వోమెకానిజమ్స్ : 17 మార్కులకు

(బి) పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష : 18 19
మెటీరియల్స్ సైన్సులజీ (ఎలక్ట్రికల్) : 21 మార్కులకు
ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్ థియరీ : 20 21
ట్రాన్స్‌ఫార్మర్స్ ఇన్ లీనియర్ సిస్టమ్స్ : ఎవరూలేరు.

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్

మెషీన్ డిజైన్

మొత్తం పరీక్ష : 23 24
ఎడ్వాన్స్‌డ్ మాథమెటిక్స్ 1 : 26 మార్కులకు
మెటీరియల్స్ సైన్సులజీ : 22 25 26 29
ఎడ్వాన్స్‌డ్ స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ : 25 28
థియరీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ అండ్ ప్లాస్టిసిటీ : 22 28

మూడవ సెమిస్టరు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ (ఎ)

ఎలక్ట్రికల్ మెషీన్లు

మొత్తం పరీక్ష : 43 44 45 46 47 48
ఎడ్వాన్స్‌డ్ ఎ. సి. మెషినరీ : 50 మార్కులకు

(బి) పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష : 51 52 53 54
ఎడ్వాన్స్‌డ్ ఎ. సి. మెషినరీ : 56 మార్కులకు

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్

మెషీన్ డిజైన్

మొత్తం పరీక్ష : 57 58
ఎడ్వాన్స్‌డ్‌కిటెక్చర్ : 60 మార్కులకు
ఎక్స్‌పెరిమెంటల్ స్ట్రెస్ ఎనాలిసిస్ : 59 మార్కులకు
క్రియేటివ్ డిజైన్ : 60 మార్కులకు
డిజైన్ అండ్ డ్రాయింగ్ (సెషనల్) : 80 మార్కులకు

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ చర్చలలో కేరళ సమస్యపై తీర్మానం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29— భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం వారి చర్చలు మొన్న ఇక్కడ ప్రారంభమయినాయి.

రుమేనియా ప్రతినిధి బృందం రిపబ్లిక్ అధ్యక్షుడు, రుమేనియన్ వర్కర్స్ పార్టీ మొదటి కార్యదర్శి శ్రీ నికోలాయ్ సీసెస్కు మృతిపట్ల వీరు తమ సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానం చేశారు. భారతదేశానికి మిత్రుడుగాను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ మహానాయకుడుగాను వీరు అభివర్ణించారు.

కేరళలో రాష్ట్రపతిపరిపాలనను తిరిగి ప్రవేశపెట్టడంవల్ల నిరసిస్తూ వీరొక తీర్మానంచేశారు. ప్రజాస్వామ్యంపట్ల ఘోర అవహేళనని, ఏదంగానైనా కాంగ్రెసువారు తమ నాయకత్వాన్ని నిలుపుకోవాలనే కోర్కెతో ఇలా ప్రవర్తించం వంటివని వారు అన్నారు.

రాష్ట్రపతి పరిపాలనను రద్దుపరచాలనీ, కేరళలో ప్రజాస్వామిక యంత్రాంగాన్ని పునరుద్ధరించాలనీ, కాపన నమ్యులను విడుదల చేయాలని కమిటీ వారు కోరారు.

అమెరికా కుట్రాక్రమణ ఆపడానికి శాంతి కాముకులయిన ప్రజలందరు ఎలుగెత్తి చెప్పాలని వీరు విజ్ఞప్తి చేశారు.

కేరళ ఎన్నికలకు సంబంధించిన భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం వారి నిర్ణయాలనుకూడ వీరు పరిశీలించారు.

కేంద్ర కార్యవర్గం సభ్యుడు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అందచేసిన నివేదికను కమిటీ వారు చర్చిస్తున్నారు.

విజయవాడ, మార్చి 29 — రేపు సాయంత్రం 4 గంటలకు స్థానిక మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు సమావేశం జరుగుతుందని, ఏప్రిల్ ఒకటవ తేదీ సాయంత్రం 8.30 గంటలకు సాధారణ సమావేశం జరుగుతుందని, చైర్మన్ శ్రీ బుడ్

ప్రాచ్య భాషా పండితులు :

స్వల్పకాలిక బి. ఇడి. ట్రైనింగ్ సదుపాయం

కల్పించే విషయమై ప్రభుత్వం పరిశీలనలు జరుపుతున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 29—

ప్రాచ్య భాషా పండితులకు స్వల్పకాలిక బి. ఇడి. ట్రైనింగ్ సదుపాయాన్ని కలుగజేసే విషయమై ప్రభుత్వం పరిశీలనలు జరుపుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ జి. సి. కొండయ్యకు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు పింఛను సౌకర్యం కల్పనకు సంబంధించిన ఉత్తర్వు 1961 లో జారీ అయిందని, అప్పటినుంచి ఇంతవరకు 549 మంది ఉపాధ్యాయులు రిటైర్ అయ్యారని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ భట్టం రామమూర్తి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ చంకా సత్యనారాయణ అనుబంధ ప్రశ్నకు బదులుచెబుతూ, 1961 సంవత్సరానికి ముందు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు కూడా ఈ పింఛను సౌకర్యాన్ని కల్పించాలని అభ్యర్థనలు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ట్రైనింగ్ అవుతున్న టీచర్లకు గత నెలలో పూర్తి జీతాలు ఇవ్వనుని అదేశాలు జారీ చేసినట్టు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రశ్నకులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

మహబూబ్ నగర్‌లోవున్న సెకండరీ స్కూల్ నిర్వహణలో అవకతవకలను గురించి అ పట్టణ పౌరులు చేసిన 12 అభియోగాలను గురించి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ దర్యాప్తు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.

రేపల్లెలో 30 పడకల ఆస్పత్రి

గుంటూరు జిల్లా రేపల్లెలో 30 పడకల ఆస్పత్రిని నెలకొల్పాలని (పూర్వంవున్న భవనానికి కొన్ని మార్పులుచేసి) ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పైశివరామ ప్రసాద్ ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

విశాఖపట్నంలో స్టేడియం

విశాఖపట్నంలో 20 లక్షల రూపాయల వ్యయంతో స్టేడియం నిర్మించాలన్న ప్రతిపాదన వున్నదని, విజయవాడలో "యాటిలిటీ స్టేడియం" నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని సౌకర్యశాఖ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ సి. డి. నాయుడుకు తెలియజేశారు. విశాఖపట్నంలో భారీ ఎత్తున స్టేడియం నిర్మాణానికి పూనుకోరాదని ఆక్కడ కూడా "యాటిలిటీ స్టేడియం"ను నిర్మించడం బాగుంటుందని అభిప్రాయం కూడా వున్నదని మంత్రి చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్న తరుణంలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని విశాఖపట్నం, గుంటూరు, కడపలతోసహా అన్ని పట్టణాలలో స్టేడియంల నిర్మాణం సహాయార్థం రాష్ట్రాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పారు.

రాజమండ్రిలో స్టేడియం నిర్మాణార్థం స్పోర్ట్సు కౌన్సిల్ 25 వేల రూపాయలు ఇవ్వగలదని శ్రీ పోతుల సీతభద్రరావుకు మంత్రి శ్రీ అప్పారావు వాగ్దానం చేశారు.

నాటక రంగస్థలం ప్రాధాన్యం

విజయవాడలో

శ్రీ బి. ఎన్. రెడ్డి వివరణ

విజయవాడ, మార్చి 28— ఆంధ్రప్రదేశ్‌లో నాటక రంగస్థలం అంటూ లేకపోవడం దురదృష్టకరమని, ప్రతి పట్టణంలో అన్ని హంగులతోను అందరాలే రంగస్థలం తప్పనిసరిగావుండాలని, ఇందుకు ప్రభుత్వం, ఇతర సంస్థలు కృషిచేయాలని ప్రఖ్యాత దర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి నేడు ఇక్కడ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన శ్రీ నాగయ్య సన్మాన సభలో మాట్లాడుతూ సూచించారు.

రంగస్థలం లేకపోవడంవల్ల ప్రేక్షకుల అభిరుచులు తెలియడం లేదని అన్నారు.

దేశ కీర్తి, ప్రతిష్ఠలను ఇనుమడింపచేసేది కళాకారుడని, రాజకీయవేత్త కాదని ఒకప్పుడు వ్యక్తిగత నెహ్రూ చెప్పిన విషయం ఆయన పేర్కొంటూ నటీనటులు వాటరంగంవుంటే ప్రజల అభిరుచులు తెలియగలవని దాదాపునుసరించి సినిమా నశవగదని అన్నారు.

హనుమంతరాయ గ్రంథాలయ పాలక వర్గంవారు, బొత్సాహక సభ సమాజాలవారు శ్రీ నాగయ్యను సూతన వస్త్రాలతో సన్మానించారు. శ్రీ బి. వి. ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు.

సభకు శ్రీ ఎస్. వి. రంగారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు లింగమూర్తి, శ్రీనివాస చక్రవర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఆహారధాన్యాల అక్రమ నిల్వల నిరోధం

గత జనవరి, ఫిబ్రవరి మాసాలలో 6,255 మంది అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 29— ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తర్వులను ఉల్లంఘించిన నేరాలపై గత జనవరి, ఫిబ్రవరి మాసాలలో చాలా మందికి శిక్షలు విధింపబడినవని, అక్రమ నిల్వదారులను, అధికలాభాన్ని పరులను శిక్షించడానికి రూపొందించిన అత్యవసర వస్తువుల (సవరణ) చట్టంక్రింద గట్టి చర్యలు తీసుకొనబడినవని నిన్న ఇక్కడ అధికార ప్రకటన చెయబడింది.

ఈ రెండు మాసాల కాలంలోను దేశం మొత్తం మీద 5,275 కేసులు పట్టుబడినవని, ఆహార ధాన్యాల కంట్రోలు ఉత్తర్వును ఉల్లంఘించినందుకు 6255 మందిని అరెస్టు చేసినట్టు పైప్రకటనలో పేర్కొనబడింది

ఒక్క ఫిబ్రవరి మాసంలోనే 2565 కేసులు పట్టుబడగా, 30 40 మందిని అరెస్టు చేశారని, వీరిలో 1469 మందికి శిక్షలు పడినవని తెలియజేశారు.

109747 క్వింటాళ్ళు ఆహార ధాన్యాలను, ఇతర వస్తువులను అధికారులు స్వాధీనపరచుకున్నారు.

ఫిబ్రవరిలో 348 కేసులను కోర్టులలో దాఖలుచేశారు. వీటిలో 53 కేసులలో నిందితులకు శిక్షలు పడినవి.

చతుర్థ ప్రణాళిక తుది స్వరూపం

వచ్చే మార్చిలో వెలువడగలదని డాక్టర్ సేన్ వెల్లడి

రాయపూర్, మార్చి 29 — నాలుగవ ప్రణాళిక తుది ముసాయిదా వచ్చే ఏడాది మార్చి నెలలో ప్రచురించబడగలదని ప్లానింగ్ కమిషన్ సలహాదారు డాక్టర్ ఎన్. ఆర్. సేన్ నిన్న చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో ఆయన ప్రసంగిస్తూ, వచ్చే జూలైలో ప్రచురించనున్న చతుర్థ ప్రణాళిక ముసాయిదా అన్ని రాష్ట్రాలకు పంపబడగలదని. వాటిని రాష్ట్రాలు పరిశీలించి తమ సిఫారసులను అందజేయగలవని అన్నారు.

భూకంపం

న్యూఢిల్లీ, మార్చి 29— మొన్న గురువారం నాడు ఢిల్లీకి 530 మైళ్ళ దూరంలో కచ్ ప్రాంతంలో వల్ల భూకంపం సంభవించినట్టు ఇక్కడ మెటీరియా లాజికల్ కేంద్రంలో నమోదు అయినది.



విజయవాడ ఫిలిం వాణిజ్య మండలివారు తనకు జరిపిన సన్మానానికి సమాధానం చెబుతున్న పద్మశ్రీ నాగయ్య, శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీ ఎస్. వి. రంగారావులను కూడా దీనిలో చూడవచ్చు

శ్రీ నాగయ్యకు పౌరసన్మానం

విజయవాడ

పురపాలక సంఘంచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 29 — "ఉత్తమ గుణగణాల సంకలిత, సమ్మిళిత స్వరూపం" అని విజయవాడ పురపాలక సంఘంవారు సమర్పించిన పౌరసన్మాన పత్రంలో "నవ్యశ్రీ" శ్రీ నాగయ్యను అభినందించారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ సన్మాన పత్రాన్ని, కౌన్సిల్ హాలులో నేటి సాయంత్రం జరిగిన పౌర సన్మాన సభలో సమర్పించారు.

శ్రీ నాగయ్య ఉచిత రీతిలో జవాబు చెబుతూ, తాను ఒకప్పుడు స్థానిక పరిపాలక సంస్థలో ఉద్యోగం చేశానని, ఇప్పుడు ఆ సంస్థవారి సన్మానాన్ని అందుకొంటున్నానని ఇది తన కెంతో సంతోషంగా వున్నదని అన్నారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. రవీంద్రనాథ్ వందన సమర్పణ చేశారు.

బార్ అసోసియేషన్ సన్మానం

బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నేటి మధ్యాహ్నం శ్రీ నాగయ్యను సన్మానించారు. శ్రీయుతులు దోర్వల శేషాద్రిశాస్త్రి, ఎం. ఎస్. శర్మ, ఎస్. లక్ష్మణరావు, ఎస్. అంజనేయశాస్త్రి, మాట్లాడుతూ శ్రీ నాగయ్య ప్రతిభావిశేషాలను కొనియాడారు. తర్వాత శ్రీ నాగయ్య జవాబు చెబుతూ తనకు చిన్నతనంలో చిత్తూరు బార్ అసోసియేషన్ వారి తోడ్పాటు ఎంతగానో వుండేదని అన్నారు.

మెడికల్ అసోసియేషన్ సన్మానం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖవారు డాక్టర్ గిరి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ నాగయ్యను సన్మానించారు. అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె. సాంబశివరావు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

"రామదాసు" చిత్రం శతదినోత్సవం

విజయవాడ మారుతి టాకీస్ వారు నేడు "రామదాసు" చిత్రం శతదినోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు.

చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు శ్రీ నాగయ్యకు మారుతీ సినిమా తరపున శ్రీ పోతిన శ్రీనివాసరావు పతకాన్ని బహూకరించారు.

(మిగతా 8 వ కాలంలో)

"నైతిక విలువలను పెంపొందించే సాంఘిక వాతావరణం ఏర్పడాలి"

—కేంద్ర హోం మంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 28—

అవినీతి అలవాట్లను విరుత్సాహపరచి, నైతిక విలువలను పెంపొందింపచేసే సాంఘిక వాతావరణాన్ని సృష్టించడం అవసరమని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నేడు సూచించారు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి ఆయన ప్రసంగిస్తూ, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం ప్రారంభించిన ఉద్యమాన్ని గురించి ప్రస్తావించి ఇలాంటి సాంఘిక వాతావరణాన్ని సృష్టించడానికి పాటుపడేటట్టు అన్ని వర్గాలను సమైక్య పరచవలసి నేడు జరగవలసిన కర్తవ్యమన్నారు.

ఈ పని సదాచార సమితులు వంటి సంస్థలు సాగించగలవన్నారు.

అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పాటుపడుతున్నదని, ఈ కృషి వల్ల కొత్తఆశలు ఉత్పన్నమైనవని నందా చెబుతూ, మొత్తంమీద అవినీతినిర్మూలనకు అనువైన వాతావరణాన్ని సృష్టించవలసిన బాధ్యత ప్రజలదేనన్నారు.

మొత్తందేశంలో అవినీతి నిర్మూలనకు పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభం కావాలని తాను గత సంవత్సరం మే నెలలో సూచించానని, అన్ని రంగాలలోను మనం ముందంజ వేయడానికి ఈ తర్కం అవసరమన్న భావంతోనే ఈ సూచన చేశానని ఆయన అన్నారు.

అవినీతి మన దేశంలో ఈ నాడు కొత్తగా వచ్చినది కాదని నందా అన్నారు. అయితే ఇతర దేశాలలోకూడా యిది వుందన్న భావంతో మనం సంతృప్తి కావడం తగదని, పార్లమెంటరీ పద్ధతిలో సత్వర పారిశ్రామికీకరణ సాధనకు ఇండియావంటి దేశంలో నైతిక ప్రమాణాలు ఉన్నత స్థాయిలో వుండడం అవసరమని ఆయన అన్నారు.

మన జాతిపిత గాంధీజీ అని మనం చెప్పుకుంటున్నామని, అయితే అంతకు మనం అర్హులు మనిషించుకొనాలని ఆయన అన్నారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి అభివృద్ధి

ఇండియా, స్పెయిన్‌లమధ్య సహకార ఒప్పందం

బొంబాయి, మార్చి 28— అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు అభివృద్ధి పరచడానికి పరస్పరం సహకరించుకొనడానికి తోడ్పడే ఒప్పందాన్ని ఇండియా, స్పెయిన్‌లు కుదుర్చుకున్నట్టు నే డిక్కడ ప్రకటించారు

ఈ ఒప్పందంపై ఢిల్లీలో ఈ నెల 27 వ తేదీన స్పెయిన్ రాయబారి శ్రీ డి. పెలయో గార్సియా ఒలే స్పెయిన్ ప్రభుత్వం తరపున, ఇండియా తరపున భారత అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ జె. బాబా, భాభాలు సంతకాలు చేశారు.

హైదరాబాద్ క్రికెట్ :

యు. పి. జట్టుచే 140 పరుగులు

హైదరాబాద్, మార్చి 28— ఇక్కడి పత్తే మైదాన్ స్టేడియంలో ఉత్తరప్రదేశ్, హైదరాబాద్ జట్లకు మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ సెమి-ఫైనల్స్‌లో నేడు రెండవరోజు ఆట ముగిసేసరికి ఉత్తరప్రదేశ్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది

తొలుత, హైదరాబాద్ జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో భోజనవిరామ సమయం తర్వాత ఒక గంటకు అందరూ ఔటయ్యారు. ఈ జట్టు 615 పరుగులు చేసింది.

"వ్యవసాయ పరిశోధనలో ఒక శకం సమాప్తి"

భారతీయ సంస్థ వజ్రోత్సవాల సందర్భంలో కేంద్రమంత్రి సందేశం

న్యూఢిల్లీ, మార్చి 29—నేటి నుంచి ప్రారంభం కానున్న భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వజ్రోత్సవాల సందర్భంగా కేంద్ర వ్యవసాయ, ఆహారవ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సుబ్రమణ్యం ఈ క్రింది సందేశం పంపారు :

"భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధికి జరుగుతున్న ప్రస్తుత సమయంలో భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వజ్రోత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. పరిశోధన రంగంలో ఒక శకం పూర్తి అయ్యింది. వ్యవసాయ పరిశోధనలో ఈ సంస్థ నిర్విరామకృషి మూలంగా ఒక ప్రధానమైన దశ పూర్తి అయింది. విస్తృత ప్రాతిపదికపై వ్యవసాయ అభివృద్ధి జరుగనున్న ప్రస్తుత తరుణంలో ఇందుకు అవసరమైన శాస్త్రీయ పరిజ్ఞానం ఈ సంస్థ అందచేస్తున్నది.

"గత 60 సంవత్సరాలుగా ఈసంస్థ వ్యవసాయ పరిశోధన శిక్షణ కార్యక్రమాలు అమలు జరిపి భారత దేశంలో అనుకోల్లక్షేత్రాలలో వ్యవసాయదారులకు అవసరమైన ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానం అందచేస్తున్నది వ్యవసాయ శాఖ ఉద్యోగులు విస్తరణ శాఖ కార్యకర్తలు ఈ పరిశోధన ఫలితాలను గురించి వ్యవసాయ దారులకు తెలియచేసి దేశ ఆర్థికాభివృద్ధికి తోడుదంకల్పించవలసి ఉన్నది."

మైసూరు అసెంబ్లీ నుంచి ప్రతిపక్షసభ్యుల వాకౌట్

బెంగుళూరు, మార్చి 29—మొన్న మైసూరు అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యులు వాకౌటు చేశారు. అంతకు మూడు ఒక వ్యక్తి ఆత్మహత్య చేసికొనడంపై వచ్చిన వాయిదా తీర్మానాన్ని గురించి చర్చించడానికి అనుమతి యివ్వనందుకు డిప్యూటీ స్పీకర్‌కు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్పకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

ఈ వాయిదా తీర్మానాన్ని స్పీకర్ శ్రీ నీపు ద్వారా రవి ఈ అంశాన్ని ప్రస్తావించవలసిన యింకా చాలా మార్గాలున్నవని డిప్యూటీ స్పీకర్ శ్రీ శివప్పకు తెలిపారు.

ఒక దశలో హోం వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ కలగచేసుకుని ఇదే అంశంపై మరొక కాల్‌అటెన్షన్ నోటీసుకు తాను ఈ నెల 31 వ తేదీన సమాధాన మియగలనన్నారు.

ప్రశ్నోత్తరాల అనంతరం ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప మాట్లాడుతూ పోలీసులు దారుణాలు చేసినట్టు ఆరోపిస్తూ ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది అతి ముఖ్యమైన అంశమని, ఈ రోజునే దీనిపై చర్చఅరగాలని అన్నారు.

కాని అంతకు డిప్యూటీ స్పీకర్ అనుమతించకపోవడంతో ప్రతిపక్ష సభ్యులు అవేశపడలయ్యారు.

డిప్యూటీ స్పీకర్‌కు, శ్రీ శివప్పకు మధ్య కొంతసేపు చాలా తీవ్రస్థాయిలోనే చర్చ జరిగింది.

తర్వాత శ్రీ శివప్ప వాకౌట్ చేశారు. ఆయనతో పాటు ప్రతిపక్ష సభ్యులు కూడా "షేమ్, షేమ్" అని కేకలువేస్తూ వాకౌట్ చేశారు.

విషాహారం వల్ల 11 మంది విద్యార్థుల దుర్మరణం

మైసూర్ సమీపాన దుస్సంఘటన

మైసూరు, మార్చి 29 — ఇక్కడికి సుమారు 50 మైళ్ళ దూరంలో వున్న వరగోలో విషాహారం తిన్నందువల్ల కడచిన రెండు రోజుల లోపల 11 మంది పాఠశాల విద్యార్థులు దుర్మరణం చెందారని తెలియవచ్చింది.

మరికొందరు వదగ్ అనుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

కిందటి శుక్రవారంనాడు పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీసుకున్న విద్యార్థులు విషాహారం వల్ల బాధ పడ్డారు.

స్వర్ణసింగ్ పాకిస్తాన్ పర్యటన అవకాశాలు

న్యూఢిల్లీ, మార్చి 29—పరిస్థితులు అనుకూలిస్తే తాను అన్యతవభావిలో పాకిస్తాన్ సందర్శించవచ్చునని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

కొంతకాలం క్రితం పాకిస్తాన్ విదేశాంగ మంత్రినుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను అంగీకరించినట్టు శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు.

ఇది సుహృద్భావ పర్యటనఅని, ఇండో-పాకిస్తాన్ సంబంధాలకు సంబంధించిన కొన్ని సమస్యలు చర్చకురావచ్చునని ఆయన వివరించారు.

విజయవాడ కళాశాల

(1 వ పేజీ తరువాయి)

న్నారు. ఆ రోజు సాయంత్రమే విరాహార దీక్షను విరమించారు.

డిపెన్యూలకు, వారి పిటిషనర్లకు సంబంధించిన వివరాల నుఅయాకెక్షర్లనుకోరామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. 132 మంది డిపెన్యూలలోను 88 కేసుల విషయంలో ప్రభుత్వం వివరాలు కోరిందని అందులో ఇరువైమూడు డింటికి సమాధానం పంపించిన వివేదికలు చేరాయని చెప్పారు.

ప్రభుత్వంవారు ఇటీవలనే పదికేసులలో కటుంబభృతిని మంజూరు చేస్తూ ఉత్తరవు చేశారు. ఈ భృతి 50 రూపాయలమంచి నూరు రూపాయలవరకు వుంటుంది. పది కేసులలో దీనిని త్రోసివేసారు.

అలవెన్సులను మంజూరు చేయడంలో ఆలస్యంలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయం ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.

అంతకుముందు తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వెంటనే కుటుంబ భృతిని మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన విరాహార దీక్షను ప్రస్తావించారు.

ఏప్రిల్ మొదటి తేదీనుంచి తెలంగాణా ప్రాంతంలో అర్బ్రాయిబన్ను రద్దు కావడం వల్ల ఆ ప్రాంతోద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించే విషయంతో తీసు కోవడానికి ఉత్తరువు చేసే దర్శకపై ముఖ్యమంత్రి వ్యవహారాల శాఖమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య శ్రీమతి అరుణ్ణ కమలాదేవి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ మోషన్‌కు సమాధానంగా సమగ్రమైన ప్రకటనచేశారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు 50 సంవత్సరాలు నిండిన వారు, 25 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన వారుకాక మిగిలినవారు కార్పొరేషన్ ఇతర శాఖలలో విలీనం అయేవరకు వర్కింగు లో ఉంటారు. వీరిలో చాలామంది శాశ్వత ఉద్యోగులు. అర్బ్రాయిబన్ను రద్దు వల్ల కలిగే నష్టానికి ప్రభుత్వంనుంచి కార్పొరేషనుకు వచ్చే నష్టపరిహారంపై ఈ ఉద్యోగుల అర్హతను పేర్కొంటారు.

50 సంవత్సరాల వయస్సు కలవారుకాని, 25 సంవత్సరముల సర్వీసు కలవారుకాని సర్వీసునుంచి రిటైరు అవుతారు. వీరికి పెన్షను పొందడానికి వీలుగా అవసరంవెంట రెండు మూడు సంవత్సరాల వైశాఖి యిస్తారు.

ఇతర ముప్పిశాస్త్రిలలో 1968లో శాశ్వతంగా నియమించిన సిబ్బంది రద్దు వలన జరగనున్న కామన్వెల్త్ కళల ఉత్సవంలో, ముగ్గురు ప్రఖ్యాత సంగీత జ్ఞాలు, 14 మందితో కూడిన కళాకళి నృత్య బృందం భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తాయి.

శ్రీ రవి శంకర్ (సితార), శ్రీ బిస్మిల్లా ఖాన్ (షెహనాయి వాద్యం) శ్రీ పాలఘాట్ మణి అయ్యర్ (మృదంగం) ఈ భారత సంగీత జ్ఞాలని ఎ. బి. ఎ. ఎస్ విందులలో సమర్పించి తెలుస్తున్నారు.

లండన్‌లో ఈ ఉత్సవాన్ని సెప్టెంబర్ 16 వ ఎడింబరో ప్రభువు ప్రారంభిస్తారు. ఉత్సవ సంఘం సలహా సంఘంలకి ఈ యువ వైర్మన్.

కామన్వెల్త్ కళల ఉత్సవం

భారత ప్రతినిధివర్గం పాల్గొంటున్న వైనం

న్యూఢిల్లీ, మార్చి 29 — బ్రిటన్‌లో జరగనున్న కామన్వెల్త్ కళల ఉత్సవంలో, ముగ్గురు ప్రఖ్యాత సంగీత జ్ఞాలు, 14 మందితో కూడిన కళాకళి నృత్య బృందం భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తాయి.

శ్రీ రవి శంకర్ (సితార), శ్రీ బిస్మిల్లా ఖాన్ (షెహనాయి వాద్యం) శ్రీ పాలఘాట్ మణి అయ్యర్ (మృదంగం) ఈ భారత సంగీత జ్ఞాలని ఎ. బి. ఎ. ఎస్ విందులలో సమర్పించి తెలుస్తున్నారు.

లండన్‌లో ఈ ఉత్సవాన్ని సెప్టెంబర్ 16 వ ఎడింబరో ప్రభువు ప్రారంభిస్తారు. ఉత్సవ సంఘం సలహా సంఘంలకి ఈ యువ వైర్మన్.

ప్రభుత్వోద్యోగులకు రు. 100 కనీసవేతనం

వచ్చే కొద్ది సంవత్సరాలలో చెల్లించడం తమ అభిమతమని ముఖ్యమంత్రి వివరణ

ఎన్. జి. ఓ. ల సర్వీసు స్థితిగతులను పే కమిషన్ పరిశీలించగలదని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 29

వచ్చే కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వోద్యోగులకు కనీస వేతనం వందరూపాయలివ్వాలనేది ప్రభుత్వం అభిమతం అని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, పరిపక్వమైన దశకు ఆహారధాన్యాల సమస్యకు ప్రభుత్వోద్యోగులకు వర్తింపచేయు పనుల్లో ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నదని ఈ పద్ధతి దశస్థాయిని అదుపులోకి తేవడంతోపాటు, పదే పదే జీతాలు హెచ్చించాలనే ఉద్యోగుల కోర్కెకు తావివ్వదని అన్నారు.

వేతన నిర్ణాయక సంఘం ప్రభుత్వోద్యోగుల పని పరిస్థితిపై ఎట్టి విహారసులను చేయలేదని అయితే ఉన్నతస్థాయి కమిటీ కొన్ని సిఫారసులు చేసినదని ముఖ్యమంత్రి అన్నారు.

నియమించనున్న వేతనసంఘం ఈ విషయాలన్నింటినిపరిశీలించగలదని శ్రీ వావిలాల అడిగిన ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ బోతుల గున్నయ్య అడిగిన అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబుచెబుతూ వచ్చే కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వోద్యోగులకు కనీసవేతనం వందరూపాయలు చెల్లించాలన్నది ప్రభుత్వం అభిమతం అని అన్నారు.

గంగూరువద్ద నూలు మిల్లు

శ్రీ ఎం. లక్ష్మణస్వామి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబుచెబుతూ కృష్ణాజిల్లా గంగూరు వద్ద నూలుమిల్లు ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో ఉత్పత్తిని ప్రారంభించగలదని అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

లఘు పరిశ్రమలకు మరింత సహాయం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి జవాబుచెబుతూ, లఘు పారిశ్రామిక వేత్తలకు మంత్రి సహాయం చేయడానికి అనుకూలంగా, కమర్షియల్ బ్యాంకులనుంచి లఘుపరిశ్రమల కార్పొరేషన్ ఋణాలను వీస్తరించగలదని, అయితే అందుకు రాష్ట్రప్రభుత్వం హామీగా వుండాలని కార్పొరేషన్ సూచించినదని, ఈ ప్రతిపాదను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

కార్పొరేషన్ అప్పులను మంజూరు చేసిన 94 పరిశ్రమల జాబితాను మంత్రి సభకు సమర్పించారు.

దేవరకొండ ప్రాంతంలో ఆముదపునూనె మిల్లు ఏర్పాటు

శ్రీ వి. పర్వతరెడ్డి, శ్రీ పై. పెద్దయ్య అడిగినప్రశ్నకు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి జవాబు చెబుతూ నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో 27 లక్షల రూపాయల వ్యయంతో ఆముదపు నూనె మిల్లు ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వం చేపట్టలేక పోయినదని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కరువు ప్రాంతాల అభివృద్ధి కింద విడుదల చేయాలుంటలేనని అన్నారు.

ప్రైవేటు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చిన పక్షంలో ప్రభుత్వం ప్రోత్సహించగలదని ఆయన అన్నారు.

సముద్రతీరాలలో అన్వేషణ పనుల నిర్వహణకు సంస్థ

రాజ్యసభలో మంత్రి శ్రీ రాజ్ బహదూర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29 — సముద్రతీరాలలో అన్వేషణ పనులు, రక్షణ కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం ఒక కేంద్ర వ్యవస్థను నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా? అట్టి కేంద్ర స్థానమి ప్రశ్నకు బదులుగా మంత్రి శ్రీ నవ యాన్ని వెల్లడించారు

1962 - 64 లో తీరప్రాంతాలలో సముద్రంలో ప్రాణాలు కోల్పోయినవారు 23 మంది అని (బొంబాయి: 26, మద్రాసు: 2) మంత్రి చెప్పారు.

వైజ్ఞానిక శాస్త్రవేత్తల బృందం రష్యా పర్యటన

ఈ నెల 30 న నయనం

న్యూఢిల్లీ, మార్చి 29— ఇండియా సోవియెట్ సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యాచరణ పథకం కింద రష్యాలో రెండువారాల పర్యటనకు ముగ్గురు భారతీయ వైజ్ఞానిక శాస్త్రవేత్తల బృందం 30 వ తేదీన బయలుదేరుతున్నది.

ఈ బృందంలో పరిశ్రమల డైరెక్టర్, నిపుణులు శ్రీ జలదేవసింగ్, జాతీయ భౌతిక ప్రయోగశాలకు చెందిన డాక్టర్ ఎస్. సి. రైనా; డాక్టర్ ఆర్. ఎస్ చక్రవర్తి (జీవశాస్త్ర) ఉంటారు.

భారీ పరిశోధన ప్రయోగశాలలు సందర్శించి వాటి నిర్వహణ తీరుతెన్నులను శ్రీ జలదేవసింగ్ పరిశీలిస్తారు. రష్యా ప్రభుత్వ మొక్కలు, జాతీయ శాస్త్రపరిశోధన సంస్థలు, పరిశోధనా సంస్థలను డాక్టర్ రైనా, డాక్టర్ చక్రవర్తి పరిశీలిస్తారు.

(8 వ కాలం తరువాయి)

తొలుత మారుతీ సినిమా చీఫ్ ఆర్. శ్రీ హనుమంతరావు శ్రీయుతులు బి. ఎస్. రెడ్డి, ఎస్. వి. రంగారావు, లింగమూర్తి, రామదాసు తదితరులు పుష్పమాలలతో సత్కరించారు. శ్రీ సుందర శివరావు సన్మానపత్రం సమర్పించారు.

ఎస్. వి. శ్రీ హనుమంత నాయుడు మాట్లాడుతూ "రామదాసు" చిత్రం చిత్ర జగతిలో మణిపూస అని అభివర్ణించారు. సంగీత సాహిత్యాల సమ్మేళనం జరిగినప్పుడే అందం వస్తుందని అన్నారు. శ్రీ శ్రీ పాటలు కూడా ప్రదర్శించారు.

శ్రీ నాగయ్య జవాబు చెబుతూ మారుతీ సినిమా అభిమానులకు ముఖ్యంగా శ్రీ శ్రీనివాసరావు, శ్రీ రెడ్డిలకు ఎంతో ఋణపడి వున్నానని అ

శిక్షణ శిబిర వార్తలు

భుజబలపట్నంలో గ్రామస్థాయి సహకార వ్యవసాయ శిక్షణ శిబిరం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కైకలూరు, మార్చి 29— కృష్ణాజిల్లా కైకలూరు, తాలూకా భుజబలపట్నం గ్రామంలో 26వ తేదీన సహకార వ్యవసాయ శిక్షణ శిబిరానికి కృష్ణాజిల్లా కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పోలవరపు నాగేశ్వరరావు చౌదరి ప్రారంభోత్సవంచేశారు. సభకు కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శ్రీ కమ్మిల అప్పారావు, డి. ఎ. పి. ఓ. శ్రీ సుబ్రహ్మణ్యం, కైకలూరు సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకటనరసింహరావు, గుడివాడ సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ పి. సూర్యనారాయణ సహకార వ్యవసాయ సంఘాల ఉద్దేశాలు పరిస్థితులు కార్యక్రమాలను గురించి ఉపన్యసించారు.

తిరుగు ప్రయాణంలో వీరంతా కైకలూరు మార్కెటింగ్ సొసైటీవారు నూతనంగా నిర్మిస్తున్న రైస్‌మిల్లు నిర్మాణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

'యువక శిబిరం'

వేనాడలో నిర్వహణ

నూజివీడు, మార్చి 29— నెల్లూరుజిల్లా నూజివీడు సమితిలోని వేనాడు గ్రామంలో ఇటీవల యువక శిబిరం నిర్వహించబడింది. అలంబోటీలో గెలుపొందిన వారికి సమితి అధ్యక్షులు శ్రీ వై. రామకృష్ణారెడ్డి బహుమతులు పంచారు. శిబిరంగ సభకు ఇరకం పంచాయితీ అధ్యక్షులు శ్రీ మద్దు కృష్ణమొయలి అధ్యక్షతవహించారు. సాంఘిక విజ్ఞానప్రచారకులు శ్రీ వి. ఎన్. రాజారెడ్డి యువకుల కర్తవ్యం కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ రామచంద్రరావు వ్యవసాయంలో అవలంబించవలసిన నూతన విధానాలను వివరించారు.

ఇక్కడ మూడురోజులపాటు గ్రామసహాయక శిక్షణ శిబిరంకూడా సమితి ఆధ్వర్యాన నిర్వహించబడింది. సమితి అధ్యక్షులు శ్రీ వై. రామకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం గావించారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. పాండురంగారెడ్డి పతకాల పంపిణీ చేశారు.

వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం

కలెక్టర్‌చే కర్నూలులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మార్చి 29 — "జాతీయ పొదుపు"పై జరిగిన వ్యాసరచన పోటీలో గెలుపొందినవారికి ఇటీవల జరిగిన సభలో జిల్లా కలెక్టర్ శ్రీ కాదర్ బహుమతి ప్రదానం కావించి, పొదుపు చేసే అలవాటును అలవరచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రఘు మొదటి బహుమతిని, శ్రీ సజ్జన్ రెండవ బహుమతిని గెలుపొందారు. జాతీయ పొదుపు ఉద్యమంలో విద్యార్థులు నిర్వహించదగు పాత్రను శ్రీ శ్రీవాత్సవ వివరించారు. శ్రీ రామామణం వందనసమర్పణ చేశారు.

రాజుపాలెంలో సహకార సంఘం ఏర్పాటు

సత్తెనపల్లి, మార్చి 29 — రైతులకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు, ఆహార పదార్థాలు సరఫరాచేసే ఉద్దేశంతో "రాజుపాలెం సంఘాయతి సమితి కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటి" అనే పేరతో ఒక సంస్థను నర్సరావుపేట కోవరేటివ్ డివ్యూటీ రిజిస్ట్రార్ ఇటీవల రాజుపాలెంలో నెలకొల్పారు.

ఈ సంస్థకు శ్రీ వైరం శ్రీరామరెడ్డి అధ్యక్షులు, శ్రీ వాటిబండ్ల, శింగరయ్య కార్యదర్శి. మరి ఏడుగురు డైరెక్టర్లు ఎన్నికయారు.

"జాతీయపొదుపును తీవ్రతరం చేయాలి"

పెరవలి సభలో ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, మార్చి 29 — పెరవలి మహిళామండలి వారు ఇటీవల ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి, పందవర్ష ప్రణాళికల జయప్రదంగా అమలు జరగడానికి జాతీయ పొదుపును తీవ్రతరం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు పొదుపు చేయడాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. శ్రీ అదినారాయణ ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి, శ్రీ ఈశ్వర్ రెడ్డి కూడా ఉపన్యసించారు. శ్రీ వీరసింగ్ వందన సమర్పణ చేశారు.

ఎమ్మిగనూరులో పొదుపు ప్రచారం

ఎమ్మిగనూరు, మార్చి 29—జాతీయ పొదుపుసంస్థ ప్రచారోత్సవానికి శ్రీ గాదిలింగన్నగౌడ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. జాతీయ పొదుపును ప్రజాఉద్యమంగా చేయడానికి అధికారులు, అనధికారులు కృషి చేయాలని సమావేశమందలి సభ్యులు శ్రీ నుబ్బారెడ్డి అన్నారు. శ్రీరామేశ్వరరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరాలు

ఏలూరు, మార్చి 29— ఈ నెలలో జిల్లాలోని 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరాలు నిర్వహించారు.

ఖమ్మంలో అష్టావధానం

ఆశుకవి శ్రీ బుర్రకథ వెంకట రామమూర్తిచే నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, మార్చి 29— ఖమ్మం "భారతీయ విద్యాసమితి" ఆధ్వర్యంలో శ్రీ బుర్రకథ వెంకట రామమూర్తిచే స్థానిక వర్తకసంఘ భవనంలో ఇటీవల అష్టావధాన కార్యక్రమం జరుపబడింది. సభకు ఖమ్మం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

పద్యములను సమితి అధ్యక్షులు శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరం గుప్త ఆహ్వానించి అవధాని కవితాసామర్థ్యాన్ని అగ్గదించారు. శ్రీరామమూర్తి సుమారు మూడుగంటలసేపు వివరణకంగా వివిధరీతుల అవధాన కార్యక్రమాన్ని కొనసాగించి సభికులను ఆనందపరిచారు.

సభానంతరం సమితి కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు వర్తకసంఘ కార్యదర్శి శ్రీ సుగ్గల తిరుమలరావు కవిని నూతన వస్త్రాదిదక్షిణలచే సత్కరించారు.

మాధవరంలో కవితాగానం

ఖమ్మం తాలూకా చెర్వు మాధవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వార్షికోత్సవం ఇటీవల జయప్రదంగా జరుపబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ గోపాలరావు విద్యార్థి సంఘసభ్యులను, పురప్రముఖులను ఆహ్వానించారు.

ఉత్సవాలకు ప్రత్యేకాహ్వానితులుగా, కవి శ్రీ రావెళ్ళ వేంకటరామారావు పాల్గొని తమ కవితాగానం చేశారు. విద్యాసమపార్జనతోపాటు జాషాకౌశలం, ప్రవంగ కౌశలాన్ని కూడా విద్యార్థులు సమపార్జించాలని, లలిత కళలయందు ఆసక్తిని, రసజ్ఞతను, అభిరుచిని సమపార్జించి జీవితాన్ని రసార్ద్రభరితం చేసుకోవలెనని ఆయన ఉద్బోధించారు.

ఆహారధాన్యాల కార్పొరేషన్‌చే ఏప్రిల్ నుంచి బియ్యం కొనుగోలు

తాడేపల్లిగూడెం, మార్చి 29 — ఆహారధాన్యాల కార్పొరేషన్‌వారు పశ్చిమ గోదావరి జిల్లాలో ధాన్యాన్ని, బియ్యాన్ని వచ్చేనెల నుంచి కొంటారని తెలుస్తున్నది. వారు ఒక అపీసును ఇక్కడ తెరస్తారు.

బియ్యంమిల్లు స్థాపనకై స్థల సేకరణ

ఇక్కడ ఒక బియ్యం మిల్లును వచ్చేనెలలోగా జూలై తరువాత స్థాపిస్తారు. ఇందు నిమిత్తమై రైల్వే లైను దగ్గర 5 ఎకరాల స్థలాన్ని అధికారులు సేకరిస్తారు. ఈ సందర్భంగా అక్కడి భూములిలువలను గురించి రెవెన్యూడివిజనల్ ఆఫీసర్ శ్రీ రామ భూపాల్ సర్వేచేస్తున్నారు.

వ్యభిచారిణులకు శిక్షలు

స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీరామచంద్రుడు దాడిజరిపి వ్యభిచరించారనే ఆరోపణపై 12 మంది స్త్రీలను అరెస్టుచేశారు. ఒక్కొక్కరికి రు. 15 ల చొప్పున మేజిస్ట్రేటు శ్రీ కర్మ వారికి జరిమానా విధించారు.

మునిసిపల్ కౌన్సిల్‌చే వివిధ పనులకు రు. 75,953 లు మంజూరు

స్థానిక మునిసిపల్ కౌన్సిల్ శ్రీ సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై 1966-68 లో మునిసిపల్ మార్కెట్లలో రుసుం వసూలు చేసుకొనే హక్కుకు 50 వేల రూపాయలకు అమ్మడాన్ని ఆమోదించింది. వివిధ పనులకు 75 953 రూపాయలను మంజూరు చేయడం జరిగింది.

ప్రయాగ మహిళా విద్యాపీఠం వారి విద్యావినోదిని పరీక్షలు

ఏడవర్రు, మార్చి 29— భారతప్రభుత్వం గుర్తించిన ప్రయాగ మహిళా విద్యాపీఠం (అలహాబాద్) వారి విద్యావినోదిని మెట్రిక్ పరీక్షలు మే నెల మూడవ తేదీనుంచి వివిధ కేంద్రాలలో ప్రారంభమవుతాయి. దరఖాస్తులతో రుసుం ఏప్రిల్ అయిదవ తేదీవరకు స్వీకరించబడతాయని ఆంధ్రప్రదేశ్ కార్యాలయం కార్యదర్శి (రాష్ట్ర భాషా విద్యాలయం, ఏడవర్రు, గుంటూరుజిల్లా) తెలియజేస్తున్నారు.

తెనాలి మునిసిపాలిటీ విస్తరణ పథకం

గృహనిర్మాణవ్యయం మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 29— చినరావూరు మునిసిపాలిటీ విస్తరణ పథకం క్రింద 153 గృహాల నిర్మాణానికి రు 2 10 000 లను 44 గృహాలను నిర్మించడానికి రు 52 100 లను మునిసిపల్ కౌన్సిల్ అధికారాలను ఉపయోగిస్తూ తెనాలి మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ మూర్తుకా ఇటీవల మంజూరు చేశారు.

ఈ పథకం ప్రాంతంలో 33 ప్లోరసెంటు దీపాలు ఏర్పాటుకు, నరేంద్రకేవకాలనీ వీధులలో 21 ప్లోరసెంటు దీపాల ఏర్పాటుకు అయ్యే ఖర్చునుకూడా ఆయన మంజూరు చేశారు.

ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం

కల్పించాలని తెనాలి ఉపాధ్యాయ సభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 29— పట్టణంలో విధ్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు శ్రీ దేవేంద్రుడు అధ్యక్షతన ఇటీవల సమావేశమై తెనాలి టౌన్ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్‌ను ఏర్పరిచారు. దీనికి శ్రీ హనుమంతరావు అధ్యక్షులు, శ్రీ సోమసుందరరావు కార్యదర్శి, శ్రీ నిజ్జయ్య సహాయకార్యదర్శి.

ఉద్యోగ విరమణ తేదీతో నిమిత్తం లేకుండా, విరమణకు ముందువత్సరంలో తీసుకున్న జీతంలో సగం మొత్తాన్నైనా పెన్షన్‌గా కాంక్షన్ చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరతామని ఈ సమావేశంలో తీర్మానించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని, బాలబాలికల భవిష్యత్తుతీర్చిదిద్దడంలో వారు విశిష్టమైన పాత్ర నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం పదవీవిరమణచేసే పెన్షన్‌లేని ఉపాధ్యాయులు చాలా తక్కువ జీతాలతో పనిచేశారని, ఇట్టివారు కొద్దిమందే ఉన్నారుగనుక వీరికికూడా ప్రభుత్వం పెన్షన్‌లను కాంక్షను చేయాలని ఈ తీర్మానంలో కోరారు.

"ఉపాపరిణయం"

ఢిల్లీలో కూచిపూడివారిచే రసవత్తర ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 29— భారత ప్రభుత్వం రేడియో, సమాచార మంత్రిత్వశాఖ సంగీత, నాటక విభాగం ఆధ్వర్యాన నిర్వహించబడిన తొమ్మిదవ వార్షిక నాటకోత్సవం సందర్భంగా ఇక్కడి "రంగ్‌మంచ్" నాటకశాలలో ఇటీవల కూచిపూడి "సిద్ధేంద్ర కళాక్షేత్రం" వారిచే శ్రీ బందా కనకలింగేశ్వరరావు నాయకత్వాన "ఉషాపరిణయం" నృత్యనాటిక రసవత్తరంగా ప్రదర్శింపబడింది. శ్రీ మొసలికంటి తిరుమలరావు, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మొదలైన పార్లమెంటు సభ్యులు, పత్రికా ప్రతినిధులు, సంగీత, నాటక, శాస్త్రజ్ఞులు పెక్కురు వచ్చి ఆసక్తితో తిలకించారు.

ఉషగా శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, బాణాసురునిగా శ్రీ మహంకాళి శ్రీరామశర్మ, సూత్రధారునిగా శ్రీ వసుమూర్తి, వేణుగోపాలకృష్ణశర్మ రసవత్తరంగా నటించి శ్రోతలను రంజింప జేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు లెఫినెంట్ కల్నల్ హెచ్. విగుప్త, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఏ. ఎన్. రామారావు ఎంతో కృషిచేశారు.

శ్రీ ఏ. విశ్వనాథంగారికి సన్మానం

న్యూఢిల్లీ, మార్చి 29— ఇక్కడి ఆంధ్ర అసోసియేషన్ ఆధ్యక్షులు శ్రీ డి.ఎన్. రాజు అధ్యక్షతన ఇటీవల శ్రీ అమ్మల విశ్వనాథంను సన్మానించారు. శ్రీ విశ్వనాథం ఇక్కడ అనేక హరికథలు చెప్పి పేద్దల, రసజ్ఞుల ప్రశంసలందుకున్నారు.

సైన్యంలోకి రిక్రూట్‌మెంట్ కార్యక్రమ వివరాలు

గుంటూరు, మార్చి 29— వివిధ పట్టణాలలో సైన్యంలోకి రిక్రూట్ మెంటు ఈ క్రింది విధంగా జరుగుతుందని, గుంటూరు మంచి రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ తెలియజేస్తున్నారు. విజయవాడ - ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు ఏప్రిల్ 6, 7 తేదీలలో, విశాఖపట్నం, డి.ఎస్.ఎస్. అండ్ ఎ. బోర్డు ఆఫీసు, ఏప్రిల్ 17 18 తేదీలలో, గుంటూరు - 4 పట్టణాల బ్రాడీపేట - పైన ఉదహరించిన తేదీలకు కాకపోతే ఏప్రిల్ నెలలో మిగిలిన అన్ని రోజులు.

గూడపర్తి కేసులో ఇద్దరికి జైలుశిక్ష విధింపు

పెద్దాపురం, మార్చి 29 — శ్రీ అప్పయ్యను, మరికొంత మందిని గూడపర్తి, వేట్లపాలెం గ్రామాల హరిజనులు గత నెలబంధ 22 వ తేదీన కొట్టారు. తలపై తగిలిన గాయాలవల్ల శ్రీ అప్పయ్య మరణించాడు భారతీయ శిక్షాస్మృతి 147, 302, 323, 149 సెక్షనుల క్రింద 16 మందిపై కేసు నడిపించారు. ముద్దాయిలైన నూతాటి రాజయ్య ఇజ్జన సాహెబ్‌లకు 323 వ సెక్షను క్రింద ఇరవైరూపాయల కొట్టివేయడుకు గాను ఒక్కొక్కరికి ఒక సంవత్సరం చొప్పున జైలు శిక్షను రాజమండ్రి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి మొన్న విధించారు. మిగిలిన ముద్దాయిలను విడుదల చేశారు. పోలీసు అధికారులు శ్రీయుతులు పరసింహం, దేవదాసు, సత్యనారాయణ ఈ కేసులో దర్యాప్తు జరిపారు.



శాస్త్రీయ రంగంలో ఇండియా, అమెరికాల మధ్య సహకారం పెంపుదలకోసమై వాతావరణంలో ఎగువ భాగాన్ని గురించి పరిశీలనలు జరపడానికి హైద్రాబాద్‌లో బెలూన్‌ల ప్రయోగం జరుగుతున్నప్పటి ఫొటో

'వ్యయంలో నాల్గవవంతు భరిస్తే హాస్టల్స్‌కు భవనాలు'

—ప్రతిపక్షవర్గానికి ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 29—

హాస్టల్స్ నిర్వహణ విషయంలో కొత్త ఉత్తర్వును తాత్కాలికంగా అమలు జరపడం నిలుపుదల చేయగలమని, గ్రాంట్ల హెచ్చింపు విషయంలో పూర్తి సహకారం అందించగలమని, హాస్టల్స్‌కు భవనాలు నిర్మించే విషయంలో వ్యయంలో నాల్గవవంతు నిర్వాహకులు భరించవలసి వుంటుందని, హరిజనాభ్యుదయం ద్విగుణీకృతం కావడానికి తమ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమను కలుసుకొనిన ప్రతిపక్షవర్గానికి హామీ నిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మిగార్లకు, హరిజన కాపనవత్సలులు శ్రీ బోయల గున్నయ్య నాయకత్వాన, శ్రీ ఇత్తెక సుబ్బారావు, శ్రీ గెడ్డం మహాలక్ష్మి, శ్రీ టి. బాలకృష్ణ, శ్రీ ఎ. హెచ్. మల్లికార్జునరావు, శ్రీ గంటి కామయ్య, శ్రీ ఎస్. ఇయరాము మొదలగు హరిజన కాపనవత్సలులతోకూడిన ఒకరాయబార వర్గంవారు కలుసుకొని మొన్న మెమొరాండాలను సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హరిజన గిరిజన తదితర వెనుకబడిన జాతుల ప్రజల అభ్యున్నతికి చేస్తున్న అవిరళ కృషి నిశ్లాఘిస్తూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి హరిజనాభ్యుదయం పట్ల చూపుతున్న శ్రద్ధాసక్తులను వారు కొనియాడారు.

గత సంవత్సరం నవంబర్ నెలలో జారీచేసిన జి. వో. నెం. 3074 వ ప్రకారం కొత్తగా స్థాపింపబడిన హాస్టల్స్‌కు రిక్గ్నేషన్ ఇవ్వనిరాకరించవలసివలన గత రెండు, మూడు సంవత్సరాలుగా నిర్వహింపబడుతూ ప్రభుత్వం దృష్టిలో తృప్తికరంగా నడిచేస్తున్న హాస్టల్స్ - వందలాది నిలనిపోవలసి ఆగత్యం ఏర్పడుతున్నదని, అందువలన ఆంధ్రప్రదేశ్‌లో వందలాది సాంఘిక సేవకులంతో నిరాశ, నిస్పృహలు కలిగి అనేక విధాలయిన బాధలకు గురికావడమేగాక, విద్యపేద బాలబాలికార్థులు అన్యాయాలకు గురికాలని వస్తున్నదని, తప్పక అమలుపరచ నెంచిన పక్షే విద్యాసంవత్సరారంభం నుంచి తగిన ప్రచారం చేసి, కొత్తహాస్టల్స్‌కు రిక్గ్నేషన్ ఇవ్వబిరాకరించడంలో ఎలాంటి బాధపుండదని, అందుకుగాను ప్రస్తుతానికి జి.ఓ. ను ఏ విధంగాను అమలుపరచక, 1962, 63, 64 సంవత్సరాలనుంచి నడుస్తున్న అన్ని ప్రాంతాల హాస్టల్స్‌కు గుర్తింపు ఇవ్వవలెనని బాధపడ్డారు.

ఆయా హాస్టల్స్‌కు ఇవ్వబడుతున్న బోర్డింగ్ గ్రాంట్లకో హాస్టల్స్ నిర్వహణమే కష్టమవుతుండగా, తగిన ఆరోగ్యవంతమైన వసతిగృహాలను సేకరించలేకపోగా, అందువలన విద్యార్థులు, బాలికలకు వలయు సౌకర్యాలు కలిగించడంసాధ్యపడడంలేదని, ఈనడ్యంగా ప్రభుత్వమే ఆయా హాస్టల్స్‌కు తనస్వంత అర్థంతో శాశ్వతమైన భవనాలుకట్టించి ఇవ్వవలెనని రాయబారవర్గం అభ్యర్థించింది.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవాసమితికార్యదర్శి శ్రీ జి. కృపాలిని తూర్పు గోదావరిజిల్లా హాస్టల్స్ మేనేజ్లసంఘం కార్యదర్శి శ్రీ ఎన్. ప్రేమానంద్ ఆ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. సూర్యారావు, పశ్చిమ గోదావరిజిల్లా సాంఘిక సేవాసమితి కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. మూర్తి, తూర్పు గోదావరి జిల్లా సహకారసంఘం కార్యదర్శి శ్రీ వై. రాజరత్నం తదితరులు ఈ రాయబార వర్గంతోవున్నారు.

సాంఘిక సంస్థల పాత్ర

గొల్లపూడి సభలో శ్రీ కె.ఎల్. రావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 29— సాంఘిక సేవాసంస్థలు మరింతగా నిర్మాణకార్యక్రమాలలో పాల్గొనాలని, విదేశాలలో సంస్థలను ఆదర్శవంతంగా తీసుకొనాలని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న గొల్లపూడిలో భారత సేవక్ సమాజ్ శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ అన్నారు.

సభకు విజయవాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు.

శ్రీ దగ్గుపల్లి మధుసూదనరావు సభను ప్రారంభిస్తూ సాంకేతికాభివృద్ధికి ప్రతివారు తోడ్పడాలని అన్నారు.

భద్రాద్రిలో శ్రీరామనవమి ఏర్పాట్లు

భద్రాచలం, మార్చి 29— ఇక్కడకు శ్రీరామనవమి ఉత్సవ సందర్భంగా వచ్చే యాత్రికుల సౌకర్యంకోసం 12 మంచినీటి పంపులు, 2 చలివేంద్రాలను కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి నీటి పరపాలుండగలి 10 తాత్కాలిక షెడ్లను నిర్మిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రముఖుల హరికథలు, మరి పైభవన్యాసాలు, భరతనాట్యం, ఏర్పాటుకాగలవు. శ్రీరామ కళ్యాణం ఏప్రిల్ 10వ తేదీన జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహకాధికారి శ్రీ మాధవరావు పత్రికల వారికి చెప్పారు.

నూజివీడు కో-ఆపరేటివ్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకి సమావేశం నిలుపుదల

నూజివీడు, మార్చి 29 — తిరువూరు తాలూకాలోని 32 గ్రామాలను బ్రాంకి పరిధులనుంచి తొలగించాలని ప్రతిపాదించిన వివరణను నూజివీడు కో-ఆపరేటివ్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకి సర్వసభ్య సమావేశం చర్చించకుండా తాత్కాలింగా నిలుపుదలచేస్తూ నూజివీడు డిస్ట్రిక్టు మున్సిఫ్ శ్రీ ఎం. సత్యానందం, శ్రీ ఆర్. వి. ఎస్. ఆర్. కృష్ణారావు మరి ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉత్తరువులు జారీచేశారు. నిన్న సమావేశమయిన సర్వసభ్య సమావేశంవారు ఈ ఉత్తరువును గౌరవించారు.

ఉద్యోగార్థం దూర ప్రాంతాలకైనా వెళ్లాలి

మహబూబ్‌నగర్ సభలో విద్యార్థులకు శ్రీ చౌదరి హితవు

మహబూబ్‌నగర్, మార్చి 29—ఇక్కడి పాలిటెక్నిక్‌లో ఇటీవల జరిగిన సభలో శ్రీ కె. చౌదరి ప్రసంగిస్తూ, ఉద్యోగంకోసం దూరప్రాంతాలకు వెళ్ళడంలో వెనుదీయరాదని, స్వరాష్ట్రానికి మంచిపేరు తేవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ శ్రీ నిసార్ అహ్మద్ ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. వార్షిక నివేదికను చదివారు. పాలిటెక్నిక్‌కు అనుబంధంగా జూనియర్ టెక్నికల్ స్కూలును ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ స్కూలులో 60 మంది విద్యార్థులను చేర్చుకుంటారు.

కార్యదర్శి శ్రీ రామిరెడ్డి నివేదికను చదివారు. శ్రీ లతీఫ్ అన్వారి వందన సమర్పణ చేశారు.

గాంధీజీ ప్రతిపాదించిన జాతీయ విద్యావిధానం

అమలుపరచాలని అస్నాబాద్ విద్యాగోష్ఠిని ప్రారంభిస్తూ తెన్నేటి విశ్వనాథం అభిభాషణ

కరీంనగర్, మార్చి 29—

జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడంలో గాంధీజీ ప్రదర్శించిన మౌలిక విధానాలను విస్మరించడంతగదని శ్రీ తెన్నేటి విశ్వనాథం అభిభాషించారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం కరీంనగరం జిల్లా తిరపతి ఇటీవల హస్నాబాద్‌లో "జాతీయ విద్యావిధానం"పై గోష్ఠి జరిగింది. రాష్ట్ర నేషనల్ డెమొక్రాటిక్ పక్షనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం గోష్ఠిని ప్రారంభించారు. జాతీయవాదులు శ్రీ వి. వి. రామబాబారావు అధ్యక్షత వహించారు.

జాతీయ విద్యాణాకి గాంధీజీ ప్రతిపాదిక విద్యావిధానం ప్రతిపాదించగా దానిని మన జాతీయ విద్యావిధానంగా అమలుపరచడానికి పూనుకొనడం జరిగిందని, ఈ విద్యావిధానంలో జాతీయ సంస్కృతి, జాతీయ భావం ప్రధానంగా గోచరిస్తాయని శ్రీ విశ్వనాథం అభిభాషించారు. కేవలం వృత్తి ప్రధానమైన విద్యకు ప్రాధాన్యత నిస్తే ఇతర జాతీయ సమస్యలు కుంటుబడి మన జాతి సమగ్ర వికాసానికి ఆటంకాలు ఏర్పడతాయని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

విద్యారంగంలో రైతందిన అనుభవాలను కలిగివున్న ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించి, వారి అనుభవాలను దృష్టి పుచుకొని సమగ్ర విధానం రూపొందించడం ఉచితమని, అలాకాక ఎవరికి తోచిన సలహాలను వారు ఒక జాతీయ విధానంగా రూపొందించడానికి ప్రయత్నిస్తే గతంలో ఏర్పడిన విద్యా కమిషన్లు సమర్పించిన నివేదికలకు పట్టిన దుస్థితి దీనికికూడా కలుగుతుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ వి. వి. రామబాబారావు తమ అధ్యక్షోపన్యాసంలో గాంధీజీ ప్రతిపాదించిన ప్రాతిపదిక విద్యావిధానంలోని మౌలిక విషయాలను అధికారులు సరియైన అర్థంచేసికొనకపోవడమే వైఫల్యానికి దారితీసినందుకు తమ విచారం వ్యక్తపరచారు.

అంతకుముందు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యాపక మందిరానికి ప్రారంభోత్సవం చేశారు; గోష్ఠిలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీ లక్ష్మీకాంతిరావు, శ్రీ వామనరావు అంజుటీ, శ్రీ సుబ్బాయయుడు మొదలగువారు పాల్గొని తమ సలహాలను, సందేహాలను ఇచ్చారు. సమితి కార్యదర్శులు శ్రీ లక్ష్మీనారాయణ కృష్ణలు తెలిపారు.

విశాఖలో వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శన

మే నెలలో ఏర్పాటుకు నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 29—జిల్లా కలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ అధ్యక్షతన ఇటీవల జరిగిన సమావేశంలో, స్థానిక మునిసిపల్ స్టేడియంలో మూడవ పారిశ్రామిక, వాణిజ్య ప్రదర్శనను మే 2 నుంచి జూన్ 7 వరకు జరపాలని నిర్ణయించారు.

ఈ ప్రదర్శనలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల శాఖలు, ప్రముఖపరిశ్రమలు పాల్గొంటాయి. ఈ ప్రదర్శన కమిటీకి జిల్లాకలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ అధ్యక్షులు. విశాఖపట్నం మునిసిపాలిటీ కమిషనర్ శ్రీ సయ్యద్ ఘులాం అలీ కార్యదర్శి.

పలలపై పన్ను రద్దుకు విజ్ఞప్తి

ఏటిమొగలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, మార్చి 29— ఏటిమొగ సాగర ఫిషరీస్ మెన్ కోవరేటివ్ సొసైటీ కార్యాలయంలో శ్రీ ఓలేటి దేవుడు అధ్యక్షతన పశ్చిమగోదావరిజిల్లా మత్స్య పారిశ్రామిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇటీవల జరుపబడింది. సంఘాధ్యక్షులు శ్రీ మూల్లాడి స్వామి ప్రసంగించారు.

పలపై పన్నూరు వసూళ్ళను వెంటనే అపుచేసి పునఃపరిశీలన చేయవలెనని వారు ప్రభుత్వాన్ని కోరారు.

కృష్ణాజిల్లా ప్రజా సోషలిస్ట్ పార్టీ

శ్రీ ఈమని కోటేశ్వరరావు కార్యదర్శిగా పునరుద్ధరణ

విజయవాడ, మార్చి 29—ఈ నెల 24 తేదీన విజయవాడలో కృష్ణాజిల్లా ప్రజా సోషలిస్ట్‌పార్టీ కార్యకర్తల సమావేశమై జిల్లా పి. ఎస్. పి. కార్యదర్శిగా శ్రీ ఈమని కోటేశ్వరరావును, విజయవాడ పట్టణ కార్యదర్శిగా డాక్టర్ దారపు లక్ష్మణరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లాలో ప్రజా సోషలిస్ట్‌పార్టీని పునరుద్ధరించడానికి సమావేశంలో తీర్మానించారు.

సోషలిస్ట్, ప్రజాసోషలిస్టు పార్టీలు కలసి సంయుక్త సోషలిస్టుపార్టీగా ఏర్పడి విస్తృత ప్రజాస్వామ్య సోషలిజంకు కృషి చేయగలదని ఆశించిన వారికి వారణాసిలో జరిగిన సంఘటనలు, వ్యక్తిపూజ [illegible] పోకడలు అందరిని [illegible] మని వీరు అభిప్రాయపడ్డారు.

రాజకీయ బాధి నిరాహారదీ

నర్సంపేటలో వారం రోజులుగా కొనసాగుతున్నది

("ఆంధ్రజ్యోతి" [illegible])

నర్సంపేట, మార్చి 29 [illegible] తులకు ప్రభుత్వం వారు [illegible] నుంచి భూములు ఇస్తామని [illegible] సకటించి కూడ ఇంతవరకు 22 వ తేదీనుంచి నర్సంపేట [illegible] కార్

కుటీర పరిశ్రమగా స్వర్ణకార వృత్తి

గుర్తించవలెనని రాజధానిలో మంత్రులకు విజ్ఞప్తి పత్రం సమర్పణ

విజయవాడ, మార్చి 29— ఈ నెల 23, 25 తేదీలలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్ తరపున రాజధానిలో ఒక రాయబారవర్గం వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పునరావాస సంఘాధ్యక్షులు, మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, మునిసిపల్ శాఖమంత్రి శ్రీ అబ్బయ్యగారి వెంకట్రామయ్యగార్లను కలసి వారికి శ్రీకాకుళం జిల్లాకలెక్టరు టి. ఎన్. చలపతిరావు, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ అరాధ్యుల అప్పారావు, కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. శేఖర్, శ్రీయుతులు బంగారుపనివ్యనారాయణ, వెదిచర్ల విశ్వనాథాచారి, సాతు వల్లి చంద్రశేఖరరావు, మండూరి మల్లికార్జునరావు, కణితి విశ్వనాథశాస్త్రి, పట్నాల అప్పారావు, గాదె బుచ్చియ్య, అందలపారి అప్పారావు, పాలకొల్లు కోటేశ్వరరావు, గానాల గోపాలకృష్ణ, మడుపు రామస్వామి, దేవు విశ్వనాథాచారి వున్నారు.

ఈ రాయబారవర్గంవారు మంత్రులకు ఒక మెమొరాండం సమర్పించారు. మంత్రులు సానుభూతితో వారు చెప్పినవి విని తప్పక పరిశీలించి, సహాయపడగలమని చెప్పారు. మెమొరాండంలో ఈ క్రింది అంశాలను వారు పొందుపరచారు :

వ్యక్తిగత హామీపై మూడువేల రూపాయలకు తక్కువగాకుండా వ్యక్తిగత ఋణాలు మంజూరు చేయాలి. పారిశ్రామిక సహకార సంఘాలు కావాలని వచ్చిన దరఖాస్తులు నెలరోజులలోగా నిర్ణయించి రిజిస్టర్ చేయవలెను. మంజూరైన ధనం వ్యక్తిగతంగా సభ్యులకు కాకుండా సొసైటీలకు మాత్రమే ఇవ్వాలి. పాంకేతిక సాధనసంపత్తి రూపంలో, సకాలంలో సుదినదార్థం సరఫరా చేయాలి. పారిశ్రామిక సహకారసంఘాల పార్శ్వవర్తిత్వంలో తయారుచేసే సరకులను అమ్మకం పన్నుమంచి మినహాయించాలి. కనీసం కోటిరూపాయల ఋణాన్ని కేంద్రం మంచి పొంది వీరికి వెంటనే అందచేయాలి. స్వర్ణకార వృత్తి కుటీర పరిశ్రమగా గుర్తించి, ఇతర చేతివృత్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయం వీరికి కూడా కల్పించాలి.

స్వర్ణకారులపై స్వల్పకాలిక సాంకేతిక శిక్షణాలయాలు నెలకొల్పి కనీసం నెలకు రు. 60 ఉపకారవేతనం మంజూరు చేయాలి. స్వర్ణకారుల నిర్ణీత సాంకేతిక శిక్షణాలయాలలో హెచ్చుపీట్లు ప్రత్యేకంగా రిజర్వుచేయించి ఉచిత పుస్తకాలు వెంటనే చేయించాలి. సాంఘిక సంక్షేమ స్కాలర్‌షిప్పుల మంజూరుచేయడంలో హరిజన, గిరిజన విద్యార్థులకన్నా ప్రాధాన్యత ప్రకారంగా స్వర్ణకారుల విద్యార్థులకుకూడా అదే రీతితో స్కాలర్‌షిప్పుల మంజూరుచేయాలని మొదలైన కనీసకోర్కెలను వారు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

రాష్ట్రాలలో సహకార ఉద్యమ ప్రగతికి కేంద్రం ఇచ్చిన చేయూత

—ప్రభుత్వ సంస్థ వార్షిక నివేదిక వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29—

సహకారోద్యమ విస్తరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు 1963-64 సంవత్సరంలో మొత్తం పదికోట్ల రూపాయల సహాయాన్ని, జాతీయ సహకారోద్యమ అభివృద్ధి సంస్థ అందజేసింది.

ఈ సంస్థను కేంద్రం రెండేళ్ళక్రిత స్థాపించింది.

1963-64 వార్షిక నివేదికను ఈ సంస్థ సమర్పించింది. 1963-64 లో ఈ సంస్థ కార్యకలాపాల సమీక్ష ఈ నివేదికలో వుంది.

రాష్ట్రప్రభుత్వాలకు అందజేసిన 10 కోట్ల రూపాయలలోను సగానికిపైగా వినియోగదారుల సహకారసంఘాల నిర్వహణ నిమిత్తం ఇవ్వడం జరిగింది.

సహకారసంస్థలకు మానిటరియల్ సబ్సిడీ క్రింద కోటి రూపాయల మేరకు సహాయాన్ని ఈ సంస్థ అందజేసింది.

ఈ మొత్తంలో 73 లక్షల రూపాయలు ప్రైమరీ క్రెడిట్ సొసైటీలకు ఇవ్వబడింది.

ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూర్, ఒరిస్సా రాష్ట్రాలలోని కేంద్ర భూమి తనఖా బ్యాంకులు జారీ చేసిన డిబెంచర్ల కొనుగోలు రూపేణా ఈ సంస్థ రు. 44.12 లక్షలు పెట్టుబడి పెట్టింది.

కోఆపరేటివ్ మార్కెటింగ్ కార్యక్రమం విస్తరణ నిమిత్తం 1963-64లో ఈ సంస్థ మొత్తం 100 మార్కెటింగ్ సొసైటీలకు మార్జిన్‌మనీ సబ్సిడీలను ఇచ్చింది. అంతే కాక అపెక్స్ సొసైటీల షేర్ కాపిటల్‌లో పెట్టుబడిపెట్టింది. ఇందునిమిత్తం రు. 1.56 కోట్లు ఖర్చయింది.

వ్యవసాయోత్పత్తులను నేరుగా కొనుగోలు చేయడానికి మార్కెటింగ్ సంస్థలకు సహాయం చేసే నిమిత్తం "దరల వ్యత్యాస నిధి" ఏర్పాటు చేయాలన్న నిర్ణయం 1963-64 లో ఈ సంస్థ గైకొన్న నిర్ణయాలలో ప్రముఖమైనది.

వ్యవసాయోత్పత్తులను నిల్వచేయడానికి గ్రామీణ ప్రాంతాలలో గోదాములు, గిడ్డంగులు నిర్మించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సంస్థ 103 లక్షల రూపాయలను సహాయంగా అందజేసింది.

భద్రాచలంలో క్రైస్తవ మిషనరీల ప్రచారం

అసెంబ్లీలో శ్రీ ఆలపాటి వెల్లడి

హైదరాబాద్, మార్చి 29— భద్రాచలం వద్ద ఉత్సవ దినాలలో కరపత్రాలు పంచిపెట్టడంద్వారా క్రైస్తవ మిషనరీలు మతప్రచారం కొనసాగిస్తున్నట్లు కనుగొన్నారని మతాదాయ శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య మొన్న శాసన సభలో తెలియజేశారు.

ఖమ్మం జిల్లా భద్రాచలం లోని ప్రఖ్యాత రామాలయం ప్రత్యేకించి వార్షికోత్సవాల సందర్భంలో అసంఖ్యాకంగా యాత్రికులను ఆకర్షిస్తుంది.

ఈ దేవాలయానికి భక్త "రామదాసు" జీవితంతో సంబంధం ఉంది.

యాత్రికులకు దాసకులుగా చేస్తున్నట్లుగా ఏర్పాటులు రాలేదని, అందువల్ల మిషనరీలకు వ్యతిరేకంగా చర్యతీసుకునే ప్రశ్న ఇంతవరకు లేదని ఆయన చెప్పారు.

అసెంబ్లీ దగ్గర స్వర్ణకారుల సత్యాగ్రహం

అయిదురోజుల ఉపవాస దీక్షారంభం

హైదరాబాద్, మార్చి 29—స్వర్ణకారులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా శాసనసభ దగ్గర సత్యాగ్రహంచేస్తున్నందుకుగాను శ్రీ వై. ఎస్. రావు, శ్రీ కె. లక్ష్మీకాంతరావు, శ్రీ గోవిందాచారి మరి తొమ్మండుగురిని కస్టడీలోనికి తీసుకున్నారు. తరువాత వారిని వదలివేశారు.

స్వర్ణకార సంఘం కార్యదర్శి శ్రీ కె. వరహరిచారి మరి ఇద్దరు అసెంబ్లీదగ్గర అయిదురోజుల ఉపవాసదీక్షను ప్రారంభించారు.



వోస్కాడ్- 2 రోదసీనౌకనుంచి శూన్యంలోకి అడుగుపెట్టిన సోవియెట్ వ్యోమయాత్రికుడు అలెగ్జిలియెనోవ్

అన్ని వర్గాల ప్రజలకు సాంఘిక సంక్షేమం

సమకూర్చడానికి చర్యలను గైకొంటున్నట్టు సాంఘిక భద్రతా శాఖ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29—

ఇంతవరకు పారిశ్రామిక కార్మికులకు మాత్రమే పరిమితమై వున్న సాంఘిక భద్రతా కార్యక్రమాలను తదితర వర్గాలకు కూడా వర్తింపచేయడానికి చర్యలను గైకొంటున్నట్టు సాంఘిక భద్రతా శాఖ తెలియజేసింది.

కేంద్ర న్యాయ శాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ అధ్యక్షతలోవున్న ఈ సాంఘిక భద్రతా శాఖను గత జూన్‌లో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పింది.

1964-65 వార్షిక నివేదికలో సాంఘిక భద్రతా శాఖ ఇలా పేర్కొంది: "సమాజంలోని బలహీన వర్గాలను మిగతావారి స్థాయికి తీసుకొని రావాలి. కేంద్రం నిర్వహిస్తున్న పథకాల ద్వారా, కేంద్రం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పథకాలద్వారా ఈ బలహీన వర్గాలకు ప్రత్యేక సహాయం ఇవ్వడం జరుగుతున్నది.

"650 లక్షల షెడ్యూల్డు కులాల వారికి, 800 లక్షల షెడ్యూల్డు ట్రైబులవారికి మాత్రమేకాక వెనుకబడిన తరగతుల తాలూకా నేర్పని ఇతర వర్గాలవారికి, నిర్బంధ ఆదాయం కంటె తక్కువ వచ్చే వారికి కూడా విద్యా సౌకర్యాల కల్పన వంటి సహాయం ఇవ్వబడింది.

"వెనుకబడిన తరగతుల సంక్షేమార్థం ప్రత్యేకమైన అభివృద్ధి పథకాలను అమలుచేయడం జరిగింది. సాంఘికంగా వెనుకబడడానికి నిరక్షరాస్యత, పేదరికం కారణాలు కనుక ఈ రెండు లోపాలను తొలగించడానికి, అత్యవసరాలైన మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు, గృహవసతి వంటి సౌకర్యాలను కల్పించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరిగింది.

"బాగ్గుగనుల ప్రావిడెంట్ నిధి, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్‌లకు సంబంధించిన పథకాలను సమర్థవంతంగా అమలుచేయడానికి అడ్డువచ్చే ఇబ్బందులన్నింటినీ తొలగించడానికి సమగ్ర చర్యలను తీసుకోవడం జరిగింది."

65 ఏళ్ళు అంతకంటె ఎక్కువ వయస్సుగల నిరాధారులైన వ్యక్తులకు, 60 ఏళ్లు అంతకంటె ఎక్కువ వయస్సుగల అశక్తులైన, నిరాధారులైన వ్యక్తులకు, 60 ఏళ్ళ లోపు వయస్సుగల అంగవికలు లైనవారికి స్వల్ప ఫింఛను మొత్తాలను సమకూర్చే వృద్ధాప్య పింఛను పథకాన్ని అమలుచేసే బాధ్యతను సాంఘిక భద్రతా శాఖ స్వీకరించింది.

ఈ పథకం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

అంగవికలులైన వారికి సహాయం అందజేయడానికి ఉద్దేశించిన పథకం నిరుద్యోగ భీమా పథకంలోకూడా రూపొందించబడినది. అమలుచేయడానికి వీలుగా వీటిని రూపొందించడానికి పరిశీలనలు జరుగుతున్నాయి.

వెనుకబడిన తరగతుల సంక్షేమార్థం ఉద్దేశించిన పథకాల అమలు వ్యయం చతుర్థ ప్రణాళికలో రు. 205 కోట్లుగా నిర్దేశితమైనదని వార్షిక నివేదిక తెలియజేసింది.

సేనానాయకేకు భారత ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 29— సింహళ ప్రధాన మంత్రిగా ఎన్నికైనందుకు డడ్లీ సేనానాయకేను అభినందిస్తూ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఒక సందేశం పంపారు.

ఇండియా, సింహళ దేశాల మధ్య సహకారం మరింత విస్తృతం కాగలదని, స్నేహసంబంధాలు ఇంకా పటిష్ఠం కాగలవని తాను ఆశిస్తున్నట్టు శాస్త్రి ఈ సందేశంలో పేర్కొన్నారు.

ప్రపంచం నేడు అనేక క్లిష్ట సమస్యలను నెదుర్కొంటున్నదని, వీటిని గురించి మానవతా దృక్పథంతోను, వివేకంతోను పరిశీలించవలసిన అవసరం వున్నదని కూడా శాస్త్రి తన సందేశంలో పేర్కొన్నారు.

"మీ నాయకత్వం క్రింద ఈ సమస్యల పరిష్కారానికి సింహళం తన వంతు పాత్రను నిర్వర్తించగలదని ఆశిస్తున్నాను." అని కూడా లాల్‌బహదూర్ తెలిపారు.

కలకత్తాకు వలయాకారపు రైల్వే

వెంటనే ఏర్పాటు చేయాలని అసెంబ్లీ తీర్మానం

కలకత్తా, మార్చి 29— బస్సులలోను ట్రాంబండ్లలోనుగల విపరీతమయిన రద్దీ తగ్గించడానికి కలకత్తాలో వెంటనే వలయాకారపు రైల్వే అవసరమని వివరించిన ఆధ్రకా కాంగ్రెస్ పక్షనాయకుడు బెంగాల్ శాసనసభ మొన్న తీర్మానం ఆమోదించింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ నరేన్‌సేన్ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని వివిధ పక్షాలకు చెందిన నాయకులు బలపరచారు.

వెంటనే వలయాకారపు రైల్వేను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వీరు నొక్కి చెప్పారు. కలకత్తా కర్ఫ్యూట్ రైల్వేను ఏర్పాటు చేయాలన్న సూచనను వీరు వ్యతిరేకించారు.

బెల్జియం రాయబారిచే నియామకపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 29— రాష్ట్రపతి విధులను నిర్వహిస్తున్న ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుసేన్‌కు బెల్జియం రాయబారి శ్రీ టాన్ బ్రాయ్ మొన్న నియామకపత్రాలను సమర్పించారు.

ఈ సందర్భంలో బెల్జియం రాయబారి మాట్లాడుతూ ఇటీవల సంవత్సరాలలో ఇండియా బెల్జియంల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందుతున్నవని అన్నారు. ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ, సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడం విషయంతో సహా బెల్జియంతో సహకారం పెంపుదలను హర్షించారు.

డాక్టర్ జయ సూర్య స్మారక సంఘం ఏరాళాలు

ఆదాయం పన్నుచట్టం నుంచి మినహాయింపు ఉత్తరువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— డాక్టర్ జయ సూర్యస్మారక సంఘం ఇచ్చిన విరాళాలను ఆదాయం పన్నుచట్టం నిబంధనలనుంచి మినహాయింపు చేస్తూ ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆదాయంపన్ను కమిషనర్ ఉత్తరువు జారీ చేశారు.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ స్మారకసంఘం కార్యదర్శి, శ్రీ ఎన్. కృష్ణారావు ఈ సంవత్సరం జూన్‌నుంచి హైదరాబాద్‌లో డాక్టర్ జయసూర్యహోమియోపతి కళాశాల ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని తెలియచేశారు.

విద్యలోపయం పోత్సాహక రంగానే ఉన్నదని అయన చెప్పారు. వ్యాపారస్తులకు దాతలకు ఈ ఆదాయం పన్నుమినహాయింపును అవకాశంగా తీసుకుని తమ విరాళాలను 434, మహీదర్‌రామ్ రోడ్, హైదరాబాద్-1 కు పంపవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు.

"ఇండియాలో కాశ్మీర్ పిలీనానికి తిరుగులేదు"

—శ్రీ సాదిక్ పునరుద్ఘాటన

జమ్మూ, మార్చి 29—

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని, ఈ అంశాన్ని శత్రువులు, మిత్రులు గుర్తుచుకోవడం మంచిదని చెబుతూ, ఇండియాలో కాశ్మీర్‌కుగల సంబంధాల విషయంలో జోక్యం కలిగించుకున్న వారిని-వారెవరైనా సరే-శత్రువులుగా పరిగణిస్తామని కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎమ్. సాదిక్ హెచ్చరించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ప్రజాగ్రహండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రజలలో అధిక సంఖ్యాకులు ముస్లింలు కనుక కాశ్మీర్ పాకిస్తాన్‌లో కలవాలన్న పాక్ వాదనను శ్రీ సాదిక్ నిశితంగా విమర్శించారు.

"పాకిస్తాన్ వాదన అసంబద్ధమైనది. అసంభవమైనది. ప్రపంచంలో అనేక ముస్లిం రాజ్యాలున్నాయి. వీటిల్లో పరస్పరం మిత్రత్వం నెరపుకొనే దేశాలు, పరస్పరం శత్రుత్వం వహించే దేశాలు వున్నాయి. పాకిస్తాన్ వాదనే కనుక నిజమయితే ప్రపంచంలోని ముస్లింలందరూ కలిసి ఒకే రాజ్యం వుండాలికదా కాని, ఇలాంటిది లేదు" అని ఆయన వివరించారు.

అరేబియాలో ఒకటి అంటే మరొకదానికి పడని ముస్లిం దేశాలున్నాయని, అంతవరకు ఎందుకు పొరుగు రాజ్యమైన అఫ్ఘనిస్థాన్‌తో పాకిస్తాన్‌కు తీవ్రమైన విభేదాలున్నాయని ఆయన చెప్పారు.

ప్రజాశ్రేయస్సును అభిలషించే బాధ్యతయుతమైన ప్రభుత్వస్థానం కోసం కాశ్మీర్ ప్రజలు పోరాటం సాగించవలసిన భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణమైన మద్దతును ఇచ్చిందని, ముస్లిం లీగ్ పూర్తిగా వ్యతిరేకించిందని ఆయన అన్నారు.

కాశ్మీర్ విషయంలో స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని అమలుచేయాలన్న షేక్ అబ్దుల్లా వాదనను కాశ్మీర్ ప్రధాని ఖండించారు.

ముస్లిం కాన్ఫరెన్సుకాని, నేషనల్ కాన్ఫరెన్సుగాని అబ్దుల్ షేక్ అబ్దుల్లా కాని ఇటువంటి కోర్కెను పూర్వం కోరి వుండలేదని, కాశ్మీర్‌లో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన నిమిత్తమే వారిద్దరూ పోరాటం సాగించారని ఆయన వివరించారు.

దమనపీడితో పాకిస్తాన్‌ను పరిపాలించడం జరుగుతున్నదని, ఢాక్కా లో నిమ్మెచేస్తున్న 800 మంది ముస్లిం ఫ్యాక్టరీ కార్మికులను కాల్చి చంపివేసిన సంఘటనను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చునని ఆయన అన్నారు.

బక్షీ ఘులాం మహమ్మద్‌తో శ్రీ కె. కె. షా భేటీ

జమ్ము, మార్చి 29— కాంగ్రెస్ మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ కె. కె. షా మొన్న కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ తో దాదాపు మహా ఒకటిన్నర గంటసేపు సమావేశమయ్యారు.

ఈ సమావేశం అనంతరం శ్రీ షా పత్రికలవారితో మాట్లాడుతూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీకి, జాతీయ మహాసభకు మధ్య సామరస్యం తుదరగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఈ రెండు పార్టీలమధ్య సిద్ధాంత విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీతో చేరవలసిందిగా ఆయన జాతీయ మహాసభ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ షా చేసిన విజ్ఞప్తిని తాను తన మిత్రులు పరిశీలించగలమని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ తెలిపారు.

బాన్‌లో భూతలింగం: ఆర్థికశాఖ అధికారులతో చర్చలు

బాన్, మార్చి 29—తృతీయ ప్రణాళిక అఖరి సంవత్సరంలో ఆర్థిక సహాయరంగంలో ఇండియా అవసరాలను భారత ఆర్థికమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం, పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రిత్వ శాఖ అధికారులకు మొన్న ఇక్కడ వివరించారు.

శ్రీ భూతలింగం పత్రికలవారితో మాట్లాడుతూ పశ్చిమజర్మనీ ఆర్థిక సహాయాన్ని ఇతోధికం చేయాలని తాను కోరినట్టు చెప్పారు.

రెండు కొత్త ప్రాజెక్టులకు చెకోస్లోవాకియా నుంచి సహాయాన్ని పొందడానికి కుదుర్చుకొన్న ఒప్పందాలపై మొన్న న్యూఢిల్లీలో సంతకాలు జరిగిన పిమ్మట చెక్, భారత ప్రతినిధులైన శ్రీ కోకోలస్, శ్రీ శారిన్‌లు కరచాలనం చేస్తున్న దృశ్యం

అల్బేనియా నాయకులతో చౌ ఎన్-లై చర్చలు

పారిస్, మార్చి 29— అల్బేనియా నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం ప్రధాని శ్రీ చౌ ఎన్-లై నాయకత్వాన చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గం మొన్నటిదాకా చేరుకున్నట్టు న్యూ చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

అల్బేనియా ప్రెసిడెంట్ శ్రీ ఇన్వార్ హోడ్జా నివాసాశ్రయంలో చైనా నాయకులకు స్వాగతమిచ్చారు.

తర్వాత చైనీస్, అల్బేనియన్ ప్రతినిధి వర్గాల సభ్య సంపూర్ణ సుహృద్భావపూర్వక వాతావరణంలో చర్చలు ప్రారంభమైనాయి.

ఏప్రిల్ రెండవ తేదీన కరాచీకి చౌ ఎన్-లై రాక

కరాచీ, మార్చి 29— చైనా ప్రధాని చౌ ఎన్ లై ఏప్రిల్ రెండవ తేదీన కరాచీలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరుపుతారని భావిస్తున్నారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆ మరుసటి బుధవారం మాస్కో వెళతారు. అయన రష్యాలో ఎనిమిది రోజులపాటు అధికారహోదాలో పర్యటన జరుపుతారు.

రుమేనియా ప్రెసిడెంట్ మియోమిరూ డెజ్ అంత్యక్రియలకు హాజరైన తర్వాత బుఖారెస్ట్ నుంచి స్వదేశానికి తిరిగి వెడుతూ శ్రీ చౌ-ఎన్-లై ఏప్రిల్ రెండవ తేదీన ఇక్కడ కొద్ది సేపు ఆగుతారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ మాస్కో వెళుతున్నందుకు సంబంధించి ఆయనతో చౌ-ఎన్-లై జరపగల సమావేశానికి ప్రాధాన్యం కలదని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి.

వారు ఉభయులకు అన్నిరకాల అంశాలనే కాక సోవియెట్ నాయకులతో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చర్చించగల సమస్యలను గురించి కూడా సంప్రతింపులు జరపగలరని ఈ వర్గాలు సూచిస్తున్నాయి.

"శ్రీ గిరిజా గైడ్"
3 వ తరగతి రు. 1/-
మిక్కిలి ఉపయుక్తమైనది;
అన్ని సబ్జక్టులు ఉంటాయి.

డాక్టర్‌గా ఉండండి

పోస్టల్ ట్యూషన్‌ద్వారా ఇంటి దగ్గర కూర్చుని హోమియోపతిలో ఉన్నతమైన మూడు డిగ్రీలను పొందండి. ప్రభుత్వం గుర్తించిన సంస్థనుంచి M.D.H., M.Sc. (Homoeo) Gold Medalist డిగ్రీలను పొందిన పట్టును, పేరు ప్రఖ్యాతులను పొందండి. వివరాల ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homoeopathic College (A J V) P.B. 89, Jullundur City.

గనులచట్టం 1952
పోవర్‌మాన్ కాంపిటెన్సీ సర్టిఫికెట్ పరీక్ష

ధన్‌బాద్ ఇంజినీరింగ్ స్కూల్ ఆఫ్ మైన్స్‌లో (లేక అభ్యర్థులకు తెలుపబడే కేంద్రాలలో) పోవర్‌మాన్ కాంపిటెన్సీ సర్టిఫికెట్ మూడవ త్వైమాసిక పరీక్ష జులై 29 వ తేదీనుంచి జరుగుతుంది. పరీక్ష రుసుము రు. 10/- లు. చదువడం, వ్రాయడం నేర్చినవారు, సర్ధార్స్ మరియు గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ కలిగినవారు ఈ పరీక్షకు హాజరవడానికి అర్హులు. సర్ధార్స్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్‌లు లేనివారు ఈ పరీక్షకు దరఖాస్తు పంపరాదు. పరీక్ష జరిగే తేదీనాటికి గ్యాస్ టెస్టింగ్, ఫస్ట్ ఎయిడ్‌ల సర్టిఫికెట్లకు వాలిడిటీ ఉండాలి. పోవర్‌మాన్ సర్టిఫికెట్ పరీక్షలో తప్పిన అభ్యర్థి ఆ పరీక్ష జరిగిన తరువాత 6 నెలల లోపు తిరిగి పరీక్ష వ్రాయడానికి అర్హుడు కాడు.

పరీక్ష నమూనాలు, నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను చైర్మన్ ఆఫీస్, (బొగ్గు) మైనింగ్ పరీక్షల బోర్డు మరియు గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్, భారతప్రభుత్వం, ధన్‌బాద్, రూపాయి చెల్లించి పొందవచ్చును.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 30—6—65.

DA—19 (86)/64.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.